ANDHRA JYOTI Vijayawada Regd. No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నండూరి రామమోహనరావు

123514

సంపుటి 18 సంచిక 174 | విజయవాడ, డిసెంబర్ 29 1977 గురువారం | 6 పేజీలు 30 పైసలు

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

	దినపత్రిక ఏజెంటుద్వారా రు.పై.	దినపత్రిక పోస్టుద్వారా రు.పై.	వచిత్ర వార పత్రిక ఏజెంటుద్వారా రు.పై.	వచిత్ర వార పత్రిక పోస్టుద్వారా రు.పై.
1 నెలకు	9-40	10-00		
3 నెలలకు	28-20	30-00	3 నెలలకు 9-75	10-40
6 నెలలకు	56-40	60-00	6 నెలలకు 19-50	20-80
12 నెలలకు	112-80	120-00	12 నెలలకు 39-00	41-60

ఫోను 62065 72116 ESTD 1972
మాకల్పతరు గ్రూపులలో సభ్యులుగా చేరండి
పదిరూపాయలనుండి లక్షరూపాయలవరకు గల బహుమతులు పొందండి.
ఆంధ్రా బ్యాంకు వారి గ్యారంటీ కలదు.
MFC
మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్
H.O. అబ్బులవీధి, పటమట, పోస్టుబాక్సు నం. 520001, విజయవాడ

లోకంతీరు

"అమెరికా ప్రెసిడెంటు అయిదు ప్రత్యేక విమానాలతో, 450 మంది సభ్యులతో మన దేశం వస్తున్నారట !"

"బంధు మిత్ర సపరివారంగా రమ్మని ఆహ్వానించి వుంటారు !"

ఇందిర, మరి ఏడుగురి రాజీనామాలపై కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 28— శ్రీమతి ఇందిరా గాంధి, ఆమె అనుయాయులు మరి ఏడుగురు సమర్పించిన రాజీనామాలపై ప్రస్తుతం ఎట్టి నిర్ణయం గైకొనరాదని నేటి ఉదయం ఇక్కడ సమావేశమైన కాంగ్రెసు వర్కింగ్ కమిటి నిర్ణయించి పట్టు కమిటి నిర్ణాలవారు చెప్పారు.

పార్టీ మంచి సస్పెండ్ చేయబడిన కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌పై వెంటనే మరింత చర్య తీసుకొనరాదనికూడా వర్కింగ్ కమిటి నిర్ణయించింది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తిరిగి ఈ సాయంత్రం సమావేశమై రాజకీయ ఆర్థిక అంశాలపై నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించగలదని అనుకుంటున్నారు

కాంగ్రెసు పతాకం ఆవిష్కరణ

ఇండియన్ నేషనల్ కాంగ్రెసు 92వార్షికోత్సవసందర్భంగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యాలయం ముందు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ ఆవిష్కరణోత్సవానికి శ్రీమతి ఇందిరా గాంధి మరికొంతమంది కార్యకర్తలు హాజరైనారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పతాకాన్ని ఆవిష్కరిస్తుండగా అయన వెనుకనే కాంగ్రెసు పార్టి నాయకుడు శ్రీ వై. బి. చవాన్, ప్రధాన కార్యదర్శులు శ్రీ వి. బి. రాజు శ్రీ కె. పి. పంత్‌లు వున్నారు

శ్రీ సందర్భంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ పార్టీలో సమైక్యతను, క్రమశిక్షణను కాపాడవలసిన ఆవశ్యకతగురించి చెప్పారు

పతాకావిష్కరణోత్సవం ముగిసిన తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీమతి ఇందిరాగాంధి పరస్పరాభినందనం చేసుకొన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్కింగ్ కమిటీ సమావేశానికి వెళ్ళడానికి ముందు శ్రీమతి గాంధితో కొద్దిసేపు మాట్లాడారు ఆ తర్వాత శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ త్రిపాఠీలు కలసి కారులో వెళ్ళిపోయారు

వర్కింగ్ కమిటీ సభ్యత్వాలకు రాజీనామా చేసిన ఇతర సభ్యులు ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యాలయం నుంచి వెళ్ళిపోయారు.

ఆ తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డి, మరి పదిమంది వర్కింగ్‌కమిటి సభ్యులతో వర్కింగ్‌కమిటి సమావేశం ప్రారంభమైనది మరి ఇద్దరు వర్కింగ్ కమిటి సభ్యులు శ్రీ చంద్రజీత్‌యాదవ్, శ్రీ రామ్ సుభాగ్ సింగ్‌లు సకాలంలో ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటి నేటి ఉదయం 90 నిమిషాలు సమావేశం జరిపిన తర్వాత 92వ వార్షికోత్సవం పండగ్గా ఏర్పాటుచేసిన గోష్ఠి ముగిసిన తర్వాత తిరిగి సాయంత్రం సమావేశం కావాలని నిర్ణయించారు

ఈ లోపుగా శ్రీ మసుదాయిషా, శ్రీ శంకర్ ఘోష్ల సహాయంతో వర్కింగ్ కమిటి సభ్యులు ఒక ప్రకటన తయారు చేస్తున్నారు.

శ్రీ చవాన్ వర్కింగ్ కమిటి సమావేశంలో 20 నిమిషాలు మాత్రమేవుండి ఆ తర్వాత రెండు దశాబ్దాలపాటు తన అంతరంగిక కార్యదర్శిగా పనిచేసిన శ్రీ ఎస్. ఎస్. దోంగ్రే అంత్యక్రియలలో పాల్గొనడానికి బొంబాయి వెళ్ళారు.

ఉదయం సమావేశం ముగిసిన కొద్ది సేపటిలో డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యాలయానికి వచ్చారు. తాను కాంగ్రెసు వర్కింగ్ కమిటిసుంచి రాజీనామాచేయడంలేదని ఆయన చెప్పారు. అయితే, శ్రీమతిగాంధి అధ్యక్షతన జరుగుతున్న "జాతీయ పదన్సు"కు హాజరు కావాలా లేదా అన్న విషయమై ఎట్టి నిర్ణయం గైకొనలేదని ఆయన విపరీచారు.

డాక్టర్ కరణ్‌సింగ్ విజ్ఞప్తి

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టి కోశాధికారి డాక్టర్ కరణ్ సింగ్ ఒక ప్రకటన చేస్తూ శ్రీమతి గాంధి అధ్యక్షతన జరగనున్న పదన్సుకు హాజరుకావలదని కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు. ఆ పదన్సు ముఖ్య ప్రయోజనాల సాధనకు, పార్టిలో చీలిక కోసమే జరుగుతున్నాయని ఆయన విమర్శించారు

"తీరైన సంపదా ఎవరింటనుండు? దినదినము ముగ్గుపై రంగవల్లులుండు"

ధనుర్మాసంలో రంగవల్లి విలాసం

—ఫోటో : శ్రీ కె. ఎస్. రాజారావు, కాకినాడ



కాంగ్రెసు కార్యవర్గం మూడు ముక్కలుగా చీలిపోయింది—వార్త

లోక్‌సభలో 20 మందికి మించి శ్రీమతి గాంధి వైపు వెళ్లరు

—శ్రీ కొమ్మారెడ్డి అంచనా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 28 — లోక్‌సభలోని కాంగ్రెసు సభ్యులలో 20 మంది, రాజ్యసభ సభ్యులలో 40 మందికి మించి శ్రీమతి గాంధి వర్గంలో చేరకపోవచ్చునని శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఇక్కడ చెప్పారు

శ్రీసూర్యనారాయణ సీనియర్ కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టి కార్యవర్గం సభ్యుడు కూడా. ప్రస్తుతం లోక్‌సభలో కాంగ్రెసుకు 148 మంది, రాజ్యసభలో 143 మంది వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముగ్గురే లోక్‌సభ సభ్యులు, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ మల్లికార్జున్, శ్రీ ఎం. ఎం. హషీం ఇప్పటి వరకు బహిరంగంగా శ్రీమతి గాంధి పక్షంవహించారని ఆయన అన్నారు.

దేశం మొత్తం మీద మహా అయితే 60 మంది ఎం.పి.లు శ్రీమతి గాంధి వైపు మొగ్గవచ్చునని. ఇది తప్పితే పార్లమెంటరీ పార్టిఅంతా కాంగ్రెసు అధిష్ఠానవర్గంవైపే వుండుందని ఆయన వివరించారు. కొంతమంది చీలిక పాకులో జనతాపార్టీలో చేరితే చేరవచ్చునని. కాని శ్రీమతి గాంధివర్గంలో మాత్రం చేరబోరని ఆయన అన్నారు.

తన తండ్రివలె చిత్తశుద్ధితో కాంగ్రెసు పక్షాన్ని నిలిచేయడానికి నిర్ణయించుకోవడం ద్వారా శ్రీ కె. సి. పంత్ తమ కుటుంబ గౌరవాన్ని నిలిపారని ఆయన అభినందించారు. కార్యవర్గ సభ్యత్వంతో పాటు శ్రీ కమలాపతి త్రిపాఠి, రాజ్యసభ పార్లమెంటరీ అధ్యక్షత్వానికి కూడా రాజీనామాచేసి ఉండవలసిందని శ్రీ కొమ్మారెడ్డి వ్యాఖ్యానించారు.

అధికారం కోల్పోయిన శ్రీమతి గాంధి వర్గం దక్షిణాదిలో కూడా కాంగ్రెసు అధికారంలో వుండకుండా చేయడానికి పార్టీలో ఈ చీలిక తెస్తున్నారని, రిక్విజిషన్ నోటీసులో పంతకాలు పెక్కు దొంగ పంతకాలని ఆయన ఆరోపించారు శ్రీమతి గాంధి అభిప్రాయానికి అనుగుణంగా షాకమిషన్ మందు ఎవరూ హాజరు కారాదని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం అవకాశం ఇవ్వడం పొరపాటని ఆయన విపరించారు.

కాంగ్రెసులో ప్రస్తుతం తలయెత్తిన వివాదంవల్ల దేశవ్యాప్తంగా కాంగ్రెసు వాదులు, ముఖ్యంగా కాంగ్రెసుపార్లమెంటు

[మిగతా 3 వ పేజీలో]

ఇందిరవర్గం రాష్ట్రమంత్రులు మరికొందరు త్వరలో రాజీనామా చేయనున్నారా?

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28— రాష్ట్ర మంత్రివర్గంలోని శ్రీమతి గాంధి కర్ణాటకుడు మంత్రివర్గంలో కొనసాగుదమా, రాజీనామా చేయడమా అనే విషయమై వచ్చేనెల 2వ తేదీలోగా ఎట్టి నిర్ణయం గైకొనవలసిపోవచ్చు

పార్టి చీలికకు దారితీసే చర్యలను తాము గైకొనరాదని శ్రీమతి గాంధి వర్గీయుడైన మంత్రి శ్రీ రాజారామ్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది శ్రీమతి గాంధి పట్ల అభిమానం వున్న పార్టి చీలికకు దారితీసే పరిణామాన్ని సమర్థించడంలో తాము పాల్గొనరాదని కూడా ఆయన భావిస్తున్నారు.

అఖిలభారత స్థాయిలో పార్టి చీలిక సంభవించిన తర్వాత తాము పరిస్థితిని కాపాడడానికి చేయగలిగించేమి వుండదా లదు గనుక శ్రీరాజారామ్ తదితరులు తమ రాజకీయ భవిష్యత్తుపై అప్పుడు తుది నిర్ణయం గైకొనవచ్చు.

శ్రీయుతులు శ్రీరాజారామ్, మాజీక్యరావు కె. వి. నరసన్న, శ్రీమతి కృష్ణవేణి పంజీ సభ్యులతో సహా రాష్ట్ర మంత్రివర్గంలో అధిక సంఖ్యాకులు రాజీనామా చేసి, శ్రీమతి గాంధి కాంగ్రెసులో చేరే అవకాశంవున్నది

పలువురు శాసనసభ్యులు జనతాలో చేరే సూచన

రాయలసీమ నెల్లూరు జిల్లాలకు చెందిన పలువురు శాసన సభ్యులు ఒకటి రెండు రోజులలో జనతా పార్టిలో చేరగలరని అఖిల్ వర్గాలవారు పేర్కొంటున్నారు దావిల్లు రాయలసీమలో జనతా పార్టి మరింతగా బలపడుకుంది రామన్నఅసెంబ్లీ ఎన్నికలలో రాయలసీమ తమపార్టికి కంచుకోట కాగలదని జనతా పార్టి వర్గాలవారు భావిస్తున్నారు శ్రీ విజయభాస్కర రెడ్డి నిర్ణయంపై అది ఆధారపడి వుంటుంది. జనవరి 2వ కాంగ్రెస్ చీలికతర్వాత ఆయన నిర్ణయం గైకొనవచ్చు

నెల్లూరు జిల్లాలో ముఖ్యమైన పదవులతో వున్న ప్రముఖ కాంగ్రెస్ వాదులు జనతా పార్టిలో చేరవచ్చు జిల్లాలో శ్రీ ఆనం వెంకటరెడ్డికి అపరిమితమైన పట్టుకుడి వున్నది, దావివల్ల జిల్లాలో జనతా పార్టీ బాగా బలపడే అవకాశం వున్నది

కోస్తా జిల్లాలలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులను ఆకర్షించడం ద్వారా ఆ ప్రాంతంలో జనతాపార్టి పటిష్టతకు చేయవలసివుంటుంది

రాష్ట్ర మంత్రివర్గం ఈ నెల 30 వ తేదీన సమావేశం కానున్నది. ఆ సమావేశం కీలకమైనదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఆ సమావేశంలో రాజకీయ పరిస్థితిపై ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపవచ్చు.

అసెంబ్లి రద్దు గురించి కూడా ఆ సమావేశం చర్చించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ఏ నిర్ణయమైనా సమష్టిగా గైకొనాలని అసెంబ్లి సమావేశం తీరి రోజువారి రాత్రి విందులో మంత్రివర్గ సభ్యులకు ముఖ్యమంత్రి చెప్పినట్టు తెలుస్తున్నది అరమరికలు లేకుండా చర్చించి నిర్ణయం గైకొనవచ్చునని కూడా వారికి ఆయన చెప్పినట్టు తెలుస్తున్నది.

మంత్రివర్గ ఇష్టాగోష్ఠి సమావేశాన్ని వచ్చే నెల 2 లేక 3వ తేదీన జరుపవచ్చునని, మంత్రివర్గంలో కొనసాగేది లేనిదీ కూడా వారు చర్చించి నిర్ణయించుకో వచ్చునని కూడా ముఖ్యమంత్రి వారికి చెప్పినట్టు తెలుస్తున్నది

దావివల్ల మంత్రివర్గం సమైక్యంగా అసెంబ్లీ సమావేశాలను ఎదుర్కోవడం సాధ్యపడింది. శ్రీమతి గాంధి వర్గం మంత్రులు రాజీనామాలను తాత్కాలికంగా ఆయన వివారించకలిగారు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి జవాబుపై అసెంబ్లీలో విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28— పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ రొండా వీరప రెడ్డిపై నేడు శాసనసభలో కాంగ్రెసుసభ్యులతో సహా తీవ్రవిమర్శలు చేయడమేకాక, సభాహక్కుల తీర్మానంకూడా వ్యవహారం పోవడమే కాక స్పీకరు ఈ విషయం పరిశీలించగలనని చెప్పారు

పంచాయితీ సమితి, జిల్లా పరిషత్‌లకు ఎన్నికల ఓటయిన శ్రీ పి. వి. రావు అడిగిన వ్యవస్థాపక ప్రశ్నకు మంత్రి శ్రీ వీరారెడ్డి సమాధానమిస్తూ 1978 మే నెలలో ఎన్నికలు జరిపాలని నిర్ణయించామన్నారు. అయితే కేంద్రం అశోక్ మెహతా సంఘాన్ని నియమించింది కనుక వారి సిఫార్సుల పరిశీలనా దృష్టంలో ఏవైనా మార్పులు చేయవలసి వుంటుందేమోనన్నారు. అయితే పరిశీలిస్తే దృష్టం అమలులోకి రాలేదని కూడా చెప్పారు.

దానిలో సభ్యుడు ప్రశ్నల పరంపర జరిపించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కోన ప్రభాకర రావు లేచి పరిశీలించిన దృష్టాన్ని అమలుపరచకపోవడంతో మంత్రి పరిపాలనా దిక్కుతోచదంటారని అన్నారు దీనికి ప్రతిపక్షాల హర్షధ్వానాలు వచ్చాయి.

శ్రీ ఎం. నాగిరెడ్డి మాట్లాడుతూ చట్టానికి సవరణలు తెచ్చి ఎన్నికలు జరిపాలని రూపొందించారని, చట్టం అమలులోకి రాకుండా ఇదెలా సాధ్యమని అన్నారు.

శ్రీ ఎ. శ్రీరాములు మాట్లాడుతూ మంత్రి సమాధానం పరిహక్కుల భంగం కలిగించేదని వస్తుందని, అభిశంసన తీర్మానానికి అనుమతించమని కోరారు.

శ్రీ ఎం. ఓంకార్, శ్రీ పంకా సత్యనారాయణ కూడా మంత్రి దోరణి సభా హక్కులకు భంగం కలిగించేదన్నారు.

పరిశీలనా పాపయినా, అమలు పరిచే తేదీ నిర్ణయం ప్రభుత్వానికి వదిలేసినట్టు చట్టంలోనే వుందని స్పీకరు చెప్పారు

ఒందుకు సంబంధించిన ఉత్తర్వు చట్టం పాపయిన ఏడాదిన్నరవరకు రాకపోవడం కూడా పరిస్థితి అగౌరవం చూపిస్తేనే శ్రీ శ్రీరాములు అన్నారు

మంత్రి మరోసారి సమాధానం చెబుతూ కొత్త అసెంబ్లీనారేమి నిర్ణయం చేస్తారో తెలియదని, మే నెలలో ఎన్నికలకు సిద్ధం అని వున్నామని అన్నారు.

గ్రాంటు రూపంలో కేంద్ర సహాయానికై విజ్ఞప్తి

—కౌన్సిల్‌లో శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28 — తుపాను బాధిత ప్రాంతాలలో సహాయకార్యక్రమాలకై కేంద్రం అందజేసే ఆర్థిక సహాయం అడ్వాన్సుగాకాక గ్రాంటురూపంగా అందజేయాలని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కోరడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన మండలిలో ప్రకటించారు.

తుపాను ఉప్పెనలపై మూడు రోజులపాటు జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, రాష్ట్రంలో సంభవించిన హోరు వినత్తు కేవలం ఆంధ్ర ప్రదేశ్‌కు మాత్రమే సంబంధించింది కాదని, అది జాతీయ విపత్తని ఆయన పేర్కొన్నారు

ఇటువంటి పరిస్థితిలో వార్షిక ప్రణాళికలో అడ్వాన్సు రూపంగా సహాయం అందజేస్తే వచ్చే సంవత్సరం రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడుతాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దెబ్బతగులుతుందని ఆయన అన్నారు

తుపాను ప్రమాదం విషయమై రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్నిచర్యలు గైకొన్నదని, రాజకీయ దురుద్దేశంతో కొందరు రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించినా, ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కేంద్రం వైఫల్యం

"అసలు విఫలమైంది కేంద్రప్రభుత్వం

(మిగతా 3వ కాలంలో)

ఇందిర వరంతో చర్చలకై చెన్నారెడ్డి ప్రభృతుల ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28 — ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్, రాష్ట్రంలో శ్రీమతి ఇందిరా గాంధి అనుకూల వర్గానికి పట్టుకొమ్మ అయిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేటి ఉదయం ఇక్కడ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

ఢిల్లికి బయలుదేరి వెళ్ళిన ఇందిరాగాంధి అనుకూల వర్గం ప్రముఖులలో తెలంగాణ ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ జగన్నాథరావు మాజీ మంత్రులు శ్రీ ధర్మారెడ్డి శ్రీ హయగ్రీవాచారి వున్నారు

ఢిల్లీలో తమ నాయకులతో చర్చలు జరపడానికి వీలుగా వీరు ముందుగానే ఢిల్లి వెళ్ళారు.

ఢిల్లీలో జరగనున్న జాతీయ పదన్సుకు ఆంధ్రప్రదేశ్ నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనగలరని రాష్ట్రంలోని ఇందిరాగాంధి అనుకూలవర్గం వారు గట్టిగా విశ్వసిస్తున్నారు. ప్రతినిధులు ఢిల్లి వెళ్ళడానికై రేపు ఎల్లుండికి కూడా ఇక్కడనుంచి

(మిగతా 3 వ పేజీలో)

అర్స్‌కు సంజాయిషీ నోటీసు

పోటీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని నడుపుతున్నట్లు అధ్యక్షుని ఆరోపణ

న్యూఢిల్లి, డిసెంబరు 28— తమ రాష్ట్రంలో పోటీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని నడుపుతున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌పై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేడు ఆరోపించారు. రాష్ట్ర మంత్రివర్గం నుంచి శ్రీ అజిత్ సేఠ్‌ను తీసివేయమని పార్లమెంటరీ బోర్డు ఇచ్చిన ఆదేశాన్ని శ్రీ అర్స్ పాటించలేదని కూడా ఆయన అన్నారు.

ఆయనపై క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకోకూడదో సంజాయిషీ చెప్పవలసిందని కోరుతూ, పార్టి అధ్యక్షుడు, సంస్థ ప్రతిష్ఠను ముఖ్యమంత్రి కించపరుస్తున్నారని కూడా కాంగ్రెసు అధ్యక్షుడు ఆరోపించారు. ఇద్దరివారిలోనూ మాండ్యాలో ఏర్పాటుచేసిన పి.సి.పి. సర్వసభ్య సమావేశ సహకారులకు ఏర్పాట్లు చేశారని, పార్టి వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు శ్రీ రెడ్డి తెలియచేశారు.

పార్టి సభ్యత్వం నుంచి శ్రీ అర్స్‌ను

[మిగతా 3 వ పేజీలో]

శాసన మండలి నుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28—ప్రస్తుత సమావేశంలో సమగ్ర విద్యా బిల్లును ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి నిరాకరించినందుకు నిరసనగా శాసనమండలిలో ఒక కాంగ్రెసు సభ్యునితో సహా ప్రతిపక్ష సభ్యులందరూ నేడు సభ నుంచి వాకౌట్ చేశారు

ప్రస్తుత సమావేశాలు తుది సమావేశాలు అయినందున సమగ్ర విద్యాబిల్లును ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి నిరాకరించినందుకు నిరసనగా శాసనమండలిలో ఒక కాంగ్రెసు సభ్యునితో సహా ప్రతిపక్ష సభ్యులందరూ నేడు సభ నుంచి వాకౌట్ చేశారు

ప్రస్తుత సమావేశాలు తుది సమావేశాలు అయినందున సమగ్ర విద్యాబిల్లును ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి నిరాకరించినందుకు నిరసనగా శాసనమండలిలో ఒక కాంగ్రెసు సభ్యునితో సహా ప్రతిపక్ష

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

విచారకర వైఫల్యం

ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్, ఇజ్రాయెల్ ప్రధాని బేగిన్‌లమధ్య చర్చలు విఫలం కావడం విచారకరమేగాని ఆశ్చర్యకరం కాదు. చర్చలకు ముందు ఉభయుల ప్రకటనలు, వైఖరులు గమనించిన వా రెవ్వరు ఆ చర్చలు సఫలం కాగలవని ఊహించలేదు.

అయితే, చరిత్రాత్మకమైన ఈ చర్చలు మొత్తం ప్రపంచంలో ఎంతో కొంత ఆశాభావం కలిగించినమాట నిజం. కడచిన ముప్పదేళ్ళ పశ్చిమాసియా చరిత్రలో ఏ అరబ్ దేశాధినేత చేయలేకపోయిన ఒక సాహసాన్ని ప్రెసిడెంట్ సాదత్ చేశాడు. అరబ్ జాతికి ఇజ్రాయెల్ పరమశత్రువు. ఇజ్రాయెల్‌ను ప్రపంచ పటంనుంచి తుడిచి వేయడం ఇప్పటికీ కొన్ని అరబ్ దేశాల ఏకైక లక్ష్యం. అటువంటి శత్రుదేశం ప్రధానితో సాదత్ ముఖాముఖి చర్చలు జరిపాడు క్రిందటి నెలలో ఈ చర్చలకోసం ఆయన స్వయంగా జెరూసలెం వెళ్ళాడు. ఈ నెలలో ఇజ్రాయెల్ ప్రధాని బేగిన్‌ను కయిరో రప్పించి చర్చలు జరిపాడు.

చరిత్రాత్మకం, సంచలనాత్మకం అయిన ఈ చర్చలు ఫలించి వుంటే, కనీసం కొంత వరకైనా ఫలోన్ముఖమై వుంటే, సాదత్ సాహసం స్థాయికి తగ్గట్టుగా వుండేది. అతని శాంతి కృషిని వ్యతిరేకించిన అరబ్ దేశాధినేతలకు కూడా నోళ్లు మూతపడేవి. కాని, దురదృష్టవశాత్తు అలా జరగలేదు. పశ్చిమాసియా శాంతి సమస్య సాదత్-బేగిన్‌ల చర్చలకు ముందు ఎక్కడ వున్నదో, తర్వాత కూడా అక్కడే వున్నది.

అరబ్ దేశాలన్నింటిలోకి — ఇప్పుడే కాదు. నాసర్ నాటినుంచి కూడా—కొంతలో కొంత లిబరల్ వైఖరిని అనుసరిస్తున్న ఒకే ఒక దేశం ఈజిప్టు. ఇజ్రాయెల్‌తో విరోధాన్ని అంతు లేకుండా పొడిగించడం అర్థంలేని పనిగా అది భావిస్తున్నది. స్వీయ గౌరవానికి భంగంలేని విధంగా ఇజ్రాయెల్‌తో రాజీ పడాలని అది తలపోస్తున్నది. తక్కిన అరబ్ దేశాలు తనను అపార్థం చేసుకున్నప్పటికి ఇజ్రాయెల్‌కు, అరబ్‌లకు సంధిని సాధించాలని కృషి కొనసాగిస్తున్నది.

పశ్చిమాసియాలో నేడు రెండే రెండు ప్రధాన సమస్యలు. ఒకటి: 1967 నాటి యుద్ధంలో ఈజిప్టు, సిరియా, జోర్డన్‌లకు చెందిన భూభాగాలను కొన్నిటిని ఇజ్రాయెల్ ఆక్రమించింది. వాటిని అది ఖాళీ చేసేవరకు పశ్చిమాసియాలో శాంతి అసాధ్యం.

రెండవ సమస్య— ఇజ్రాయెల్ అవతరణ ఫలితంగా ముప్పదేళ్ళనాడు ఇళ్లువాకిళ్లు విడిచిపెట్టిపోయిన పాలస్తీనా కాందిశీకులకు సంబంధించినది. ఇప్పుడు ఇరుగు పొరుగు దేశాలలో తలదాచుకుంటున్న ఈ సుమారు 34 లక్షల మంది పాలస్తీనియన్ ప్రజలకు ఒక "స్వదేశాన్ని" ఏర్పాటు చేయాలి ఇది జరగనంతవరకు పశ్చిమాసియాలో శాంతి మాట తలపెట్టడానికే లేదు.

మొదటి సమస్య కంటె రెండవదే జటిలమైనది. మొదటిది పరిష్కారం కావడం అంత కష్టం కాదు. ఈ విషయంలో ఇజ్రాయెల్ ఇదివరకే కొంత మెత్తపడింది. రెండవ సమస్యవద్దనే పెచీ వస్తున్నది. దీనిపై ఇజ్రాయెల్ పట్టువిడుపులులేని వైఖరి వహించడంవల్లనే మొన్నటి చర్చలు విఫలమైనాయి

జోర్డన్ నది పశ్చిమతీర భూభాగాన్ని, గాజా ప్రాంతాన్ని కలిపి పాలస్తీనా దేశంగా ఏర్పాటు చేయాలని ఈజిప్టు కోరుతున్నది. ఇది అమెరికాతో సహా పెక్కు ప్రపంచ దేశాలు హర్షించిన సూచన. పాలస్తీనా కాందిశీకులకు శాశ్వత స్థిరనివాసం కల్పించడానికి ఇంతకంటె మంచి మార్గం లేదు. కాని, ఈ కొత్త దేశం తనకు పక్కలో బలెం కాగలదని ఇజ్రాయెల్ భయం. జోర్డన్ పశ్చిమ తీరం, గాజా — ఈ రెండూ తన అధీనంలోనే వుండాలని, అయితే, అక్కడ నివసించగోరే పాలస్తీనియన్‌లకు తాను స్వయం పరిపాలనా ప్రతిపత్తి ప్రసాదించగలనని ఇజ్రాయెల్ చెబుతున్నది. కాని ఇజ్రాయెల్ మనుగడతోనే ఇప్పటివరకు రాజీ పడలేకపోతున్న పాలస్తీనియన్‌లకు తాను, సిరియా, ఇరాక్, లిబియా వంటి తీవ్రవాద అరబ్ దేశాలకు గాని ఇది ఏమాత్రం రుచించని ప్రతిపాదన అని వేరే చెప్పనక్కర లేదు. ఎంతో ఉదార వైఖరిని అవలంబిస్తున్న ఈజిప్టు సయితం ఇజ్రాయెల్ ప్రతిపాదనను అంగీకరించలేక పోవడాన్ని బట్టి అది ఎంత అనుచితమో, అర్థరహితమో గ్రహించవచ్చు.

ఇజ్రాయెల్‌ను సైనికంగా, తదితర విధాలుగా సమర్థిస్తున్న అమెరికా సయితం ప్రత్యేక పాలస్తీనా ఏర్పాటును కోరుతున్నది. అందువల్ల, ఇజ్రాయెల్‌ను దారికి తీసుకువచ్చే బాధ్యతను అమెరికా స్వీకరించకతప్పదు. తక్కిన అరబ్ దేశాలతో విరోధానికి కూడా సిద్ధపడి ప్రెసిడెంట్ సాదత్ సాహసోపేతంగా ఇజ్రాయెల్‌తో రాజీకి సిద్ధపడినప్పుడు, ఇజ్రాయెల్ కూడా ఇచ్చిపుచ్చుకునే వైఖరిని అవలంబించేటట్టు ఒత్తిడి తేవడం అమెరికా కర్తవ్యం.

త్రిపుర ఎన్నికలలో మార్క్సిస్టు, జనతా పార్టీల పోటీ

సాధారణ పరిస్థితులలో అయితే వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాలతోపాటు త్రిపుర అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరగవలసి వుంది. కాని, మొన్న లోకసభ ఎన్నికల తరువాత అక్కడ ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి ఫలితంగా త్రిపురలో ఎన్నికలు ఈ డిసెంబర్ 31వ తేదీనాడు జరుగుతున్నాయి. జనతాపార్టీ, మార్క్సిస్టు పార్టీల మధ్య విభేదాల వల్ల నవంబర్ నాలుగున త్రిపుర మంత్రివర్గం రాజీనామా చేసిందన్న విషయాన్ని ఈ సందర్భంలో గుర్తుపెట్టుకోవాలి.

త్రిపుర జనతా పదిహేడు లక్షలు. ఇది మాజీ సంస్థానం. ఆ మాజీ సంస్థానాధీశునికి ప్రజలపై ఇప్పటికీ విపరీతమైన ఎలుకుబడి వుంది. ఇక్కడ పరిపాలన పుష్కలంగా వందుతుంది. అయితే, ఇండియా విభజనానంతరం ఇక్కడ శరణార్థుల సమస్య తీవ్రమైనది. ఇక్కడ గిరిజనులు హెచ్చు పరిశ్రమలకూడా అధికమే. అందువల్ల, ఈ ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీకి బాగా బలం వున్నది.

1952 నుంచి ఇక్కడ ఎన్నికలలో కమ్యూనిస్టులదే పైచెయ్యిగా వుంటున్నది కమ్యూనిస్టు పార్టీ చీలిపోయిన తర్వాత మార్క్సిస్టులది ఇక్కడ ఆధిక్యంగానే వున్నది. 1971లో "ఇందిరా ప్రభంజనం" ఉధృతంగా వున్నప్పుడే ఇక్కడి రెండు లోకసభ సీట్లను మార్క్సిస్టులు గెలుచుకున్నారు. మొన్నటి మార్చి ఎన్నికలలో మార్క్సిస్టులు, కాంగ్రెసు చెరొక సీటు గెలుచుకున్నారు.

అయితే, కేంద్రంలో జనతా ప్రభుత్వం ఏర్పడిన ఒక్క వారం లోపలనే అప్పటికి అయిదు సంవత్సరాలుగా వున్న సుఖమయపాలన గుప్తా కాంగ్రెసు ప్రభుత్వం మార్చి 29వ పతనమైనది

1972 అసెంబ్లీ ఎన్నికల తరువాత ఇక్కడ కాంగ్రెస్ పరిస్థితి బలపడింది. 60 సీట్లలో దానికి 41 సీట్లు మార్క్సిస్టులకు 16 సి. పి. ఐ 1, ఇండిపెండెంట్లు 2 గెలుచుకున్నారు

లోకసభ ఎన్నికలు కాగానే ఎదమూడు మంది కాపనసభ్యుల తోడ్పాటువున్న మాజీ ముఖ్యమంత్రి, 72 సంవత్సరాల యస్సుల శ్రీ శచీంద్రలాల్ ఏప్రిల్ శ్రీ జగజీవన్‌రామ్ నాయకత్వంలోని ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరాడు. ఇందువల్ల గత ఏప్రిల్ 1వ కాంగ్రెసుకు 26, ప్రజాస్వామ్య కాంగ్రెసుకు 15, మార్క్సిస్టులు 16 కమ్యూనిస్టులు ఇండిపెండెంట్లకు చెరి ఒకటి స్థానాలు అసెంబ్లీలో వున్నాయి.

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలని మార్చి 29వ కాంగ్రెసు, జనతాపార్టీ రెండూ కోరాయి. అయితే కాంగ్రెసు మంత్రివర్గ పతనానంతరం మార్క్సిస్టులు, సి ఎఫ్. డి. కలిసి మంత్రివర్గాన్ని నిర్మించడానికి చూసారు. రాష్ట్రపతి పాలన విధించు సాధ్యంకాలేదు తరువాత ఇక్కడి సి ఎఫ్ డి. జనతా పార్టీలో చేరింది. అందువల్ల ఇక్కడి ప్రభుత్వం జనతా-మార్క్సిస్టు పార్టీ మిశ్రమ మంత్రివర్గం అయింది.

అయితే, ఇది ఎంతోకాలం సాగలేదు రెండు పార్టీల మధ్య విభేదాలు పెరిగిపోయాయి. ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ దాసుపై ప్రతిపక్షం వారు ఆరోపణలు చేయసాగారు. ఆయన తన వద్ద 21 శాఖలు వుంచుకున్నాడు. వీటికి మాటికి మంత్రివర్గంలో ఆయన మార్పులుచేయసాగాడు. మార్క్సిస్టులు ఆయనతో సహకరించిందేమని అన్నారు. జనతాపార్టీ శాసన సభ్యులకు సయితం ఆయనపై ఆగ్రహం కలిగింది. చివరిలో ముఖ్యమంత్రిని అసెంబ్లీలో బలపరచేవారు అడుగరే అయినారు. కాని, ఆయన రాజీనామా చేయడానికి అంగీకరించలేదు. చివరికి గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ ఆ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయక తప్పలేదు

తరువాత జనతాపార్టీ, మార్క్సిస్టుపార్టీ కలిసి శ్రీ రాధికా రంజన్ గుప్తాను తమ నాయకుడుగా ఎన్నుకున్నారు. కొత్త మంత్రివర్గాన్ని స్థాపించారు. 60 మంది శాసనసభ్యులలో ఈ మంత్రివర్గానికి 36 మంది తోడ్పాటు వున్నది. ఈ 36 మందిలో నందొమ్మిదిమంది జనతాపార్టీ, 16 మంది మార్క్సిస్టులు. ఒకరు ఇండిపెండెంట్.

అయితే, బెంగాల్‌లో జనతాపార్టీ, మార్క్సిస్టు పార్టీలమధ్య ఏర్పడినవైమనస్యాల ప్రభావం త్రిపురపై కూడా పడసాగింది. బెంగాల్‌లో జూన్‌లో జరిగిన ఎన్నికలలో జనతా పార్టీ ఓడిపోవడంతో త్రిపురలో మార్క్సిస్టుపార్టీ విజృంభించసాగింది.

ఇది ఇలావుండగా, త్రిపుర జనతా పార్టీలోనే కలతలు ఏర్పాడ్డాయి శ్రీ ఎస్. ఎల్. పిన్నాకు చెందిన సి ఎఫ్ డి వర్గానికి రాష్ట్ర జనతాపార్టీ కార్యవర్గంలో ఒక్కస్థానమైనా ఇవ్వకపోయే పరిస్థితి ఆయన నాయకత్వాన తొమ్మిది మంది శాసన సభ్యులు జనతా పార్టీ నుంచి వైదొలగి సి ఎఫ్ డి వి పునరుద్ధరించారు అయితే, వీరు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీని సమర్థించసాగారు.

చివరికి నవంబర్ మూడవ తేదీన మార్క్సిస్టులు త్రిపుర ప్రభుత్వానికి తమ తోడ్పాటును ఉపసంహరించుకునేవరికి ఆ ప్రభుత్వం పతనమైంది. అప్పుడు అసెంబ్లీ రద్దుఅయింది అప్పటికి అసెంబ్లీలో స్థానాల బలాబలాలు:

జనతా—21; మార్క్సిస్టు—16; కాంగ్రెసు—14; సి ఎఫ్ డి—1; సి పి. ఐ.—1; ఇండిపెండెంటు—1.

మార్క్సిస్టులు ఈ ఎన్నికలలో తమకు అఖండ విజయం లభించగలదని ఆశిస్తున్నారు వారు ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ ఎస్. పి. తో కలిసి వామపక్ష సంఘటనగా రెండు పోటీ చేస్తున్నారు. వీరు, జనతాపార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తున్నారు. జనతాపార్టీకూడా తనంతటనే పోటీ చేస్తున్నది. ఇతర పార్టీలతో పొత్తులేదు

అయితే ఇక్కడ కాంగ్రెసుస్థితి బాగా లేదని అర్థంకాదు. మొన్నటి జులైనాటి కంటె దాని పరిస్థితి బాగున్నది.

ఈ ఎన్నికలలో నక్సలైట్లుకూడా రెండు స్థానాలకు పోటీ చేస్తున్నారు.

మొత్తంమీద మార్క్సిస్టులకే హెచ్చువిజయావకాశాలు కనిపిస్తున్నాయి.

—శ్రీ ద్రిష

అసెంబ్లీలో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28—శ్రీ ఎం వాగిరెడ్డి : పచ్చి మంత్రాలు చదివితే దివుడు అలా పరి వుడాల్సిందేనా, మంచి మంత్రాలు చదివే పురోహితుడ్ని పెట్టండి

శ్రీ విశ్వనాథరావు వెంకటరత్నం : మంత్రులకంటే పూజార్లకే (తిరుపతిలో) ఎక్కువ జీతాలు వస్తున్నాయి.

శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి : "మద్యం మానండి. మూత్రం పోసిందండి" అని కేంద్రం ఏమైనా ఆదేశాలు పంపిందా.

శ్రీ జయప్రకాశ్‌కు రక్తశుద్ధి చికిత్స

బొంబాయి, డిసెంబరు 28—శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు నేడు రక్తశుద్ధిచికిత్స జరిగింది ఆయన ఆరోగ్యపరిస్థితి సంతృప్తికరంగా వున్నట్టు జస్టిస్ అనువర్తి అధికారులు చెప్పారు

శ్రీ నారాయణ్ నిన్న అనువర్తి నుంచి విడుదల అయిన తర్వాత ఇక్కడి వారిమన్ పాయింట్‌లో గల ఎక్స్‌ప్రెస్ టవర్స్‌లోని పెంట్ హౌస్‌కు తరిగి వచ్చారు.

జాతీయరంగం

మంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ దాసుపై ప్రతిపక్షం వారు ఆరోపణలు చేయసాగారు. ఆయన తన వద్ద 21 శాఖలు వుంచుకున్నాడు. వీటికి మాటికి మంత్రివర్గంలో ఆయన మార్పులుచేయసాగాడు. మార్క్సిస్టులు ఆయనతో సహకరించిందేమని అన్నారు. జనతాపార్టీ శాసన సభ్యులకు సయితం ఆయనపై ఆగ్రహం కలిగింది. చివరిలో ముఖ్యమంత్రిని అసెంబ్లీలో బలపరచేవారు అడుగరే అయినారు. కాని, ఆయన రాజీనామా చేయడానికి అంగీకరించలేదు. చివరికి గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ ఆ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయక తప్పలేదు

తరువాత జనతాపార్టీ, మార్క్సిస్టుపార్టీ కలిసి శ్రీ రాధికా రంజన్ గుప్తాను తమ నాయకుడుగా ఎన్నుకున్నారు. కొత్త మంత్రివర్గాన్ని స్థాపించారు. 60 మంది శాసనసభ్యులలో ఈ మంత్రివర్గానికి 36 మంది తోడ్పాటు వున్నది. ఈ 36 మందిలో నందొమ్మిదిమంది జనతాపార్టీ, 16 మంది మార్క్సిస్టులు. ఒకరు ఇండిపెండెంట్.

అయితే, బెంగాల్‌లో జనతాపార్టీ, మార్క్సిస్టు పార్టీలమధ్య ఏర్పడినవైమనస్యాల ప్రభావం త్రిపురపై కూడా పడసాగింది. బెంగాల్‌లో జూన్‌లో జరిగిన ఎన్నికలలో జనతా పార్టీ ఓడిపోవడంతో త్రిపురలో మార్క్సిస్టుపార్టీ విజృంభించసాగింది.

ఇది ఇలావుండగా, త్రిపుర జనతా పార్టీలోనే కలతలు ఏర్పాడ్డాయి శ్రీ ఎస్. ఎల్. పిన్నాకు చెందిన సి ఎఫ్ డి వర్గానికి రాష్ట్ర జనతాపార్టీ కార్యవర్గంలో ఒక్కస్థానమైనా ఇవ్వకపోయే పరిస్థితి ఆయన నాయకత్వాన తొమ్మిది మంది శాసన సభ్యులు జనతా పార్టీ నుంచి వైదొలగి సి ఎఫ్ డి వి పునరుద్ధరించారు అయితే, వీరు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీని సమర్థించసాగారు.

చివరికి నవంబర్ మూడవ తేదీన మార్క్సిస్టులు త్రిపుర ప్రభుత్వానికి తమ తోడ్పాటును ఉపసంహరించుకునేవరికి ఆ ప్రభుత్వం పతనమైంది. అప్పుడు అసెంబ్లీ రద్దుఅయింది అప్పటికి అసెంబ్లీలో స్థానాల బలాబలాలు:

జనతా—21; మార్క్సిస్టు—16; కాంగ్రెసు—14; సి ఎఫ్ డి—1; సి పి. ఐ.—1; ఇండిపెండెంటు—1.

మార్క్సిస్టులు ఈ ఎన్నికలలో తమకు అఖండ విజయం లభించగలదని ఆశిస్తున్నారు వారు ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ ఎస్. పి. తో కలిసి వామపక్ష సంఘటనగా రెండు పోటీ చేస్తున్నారు. వీరు, జనతాపార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తున్నారు. జనతాపార్టీకూడా తనంతటనే పోటీ చేస్తున్నది. ఇతర పార్టీలతో పొత్తులేదు

అయితే ఇక్కడ కాంగ్రెసుస్థితి బాగా లేదని అర్థంకాదు. మొన్నటి జులైనాటి కంటె దాని పరిస్థితి బాగున్నది.

ఈ ఎన్నికలలో నక్సలైట్లుకూడా రెండు స్థానాలకు పోటీ చేస్తున్నారు.

మొత్తంమీద మార్క్సిస్టులకే హెచ్చువిజయావకాశాలు కనిపిస్తున్నాయి.

—శ్రీ ద్రిష

చిత్రగింపండి! వాకాటి

వేట

అనగానే ఇదివరకటి వర్గసంఘర్షణకు సంబంధించిన తూర్పుగోలి కథ అన్న భావం కల్గవచ్చు.

— సాయంకాలాలు సెంటు పూసుకుని పైలా వచ్చినగా బజార్ల రద్దీలో ఇటూ అటూ తిరిగే వారికింకో విధంగా అన్పించవచ్చును

పుస్తకాల పబ్లిషర్‌కు పూర్ రచయిత, కంట్రాక్టర్‌కు అసైన్‌మెంటు జబ్బిమా గుర్తుకు రావచ్చును

దిన వారికంగా గ్రంథాలూ గటా రాయించేసిన వారికి అకాడమి అధ్యక్షులు-అర్థను కన్పించవచ్చును

ఆడపిల్లల తండ్రులకు జాతకాలూ, జామాతలూ, జామాలూ స్ఫురించవచ్చును.

కాని క్షమించు పాఠకా (శ్రీ)-ఇది ఆ వేటకాదు; ఇది వేరే రకం వేట....ఇది కానొక విజన్‌లో మాత్రమే సాగేవేట.... ఆ విజన్ ఇది....

ఒక సంవత్సరం ముగిసి, దాని జూబిలీ వేడుకోత్సవీకరం చేసే యుగసంధి వేళలో ముమ్మరంగా వ్యాపించి అందరినీ ఆడించే వేట.

అది కేలెండర్ల వేట।

కొండకచో దైనందిన వేట।

బళ్ళో చదువుకునే మీ అమ్మాయో, అబ్బాయో ఓ దస్తా తెల్లకాగితాలు కావాలంటారు. మీరు పాయింటు ఆఫీసు మండి ఇంటికివస్తూ పదరు కాగితాలు కత్తిన్ను యాళ్ళకర్రలా పట్టుకుని వస్తుంటారు

మీ మిత్రుడు శేషాచలంఎదురవుతాడు కుశలవుల్లా మీ మధ్య దైలాగులు

సాగుతుంటాయి.

మాటాడుతున్న విషయం ఏదయినా పరే శేషాచలం కిన్నుమాత్రం మీ చేతిలోని 'యాళ్ళకర్ర' మీదే వుంటాయి.

మీరు కట్టుంటి విషయాలు, ఇందిరా గాంధీ వేరుపెనగ నూనెధర, గవాస్కర్, భాగ్యదేవరపల్లి — ఇవన్నీ మాట్లాడేయంటే ఇక వుండంట్టలేక శేషాచలం అడిగేసాడు. "ఎమిటండీ.... కేలండరే! హేమమాలినా జయమాలినా?"

మార్చి ఆఖరు వారంలో కాంగ్రెసు వారికి పోయినట్లు మీకు మతి పోతుంది ఓ క్షణం. కాసేపటికి విషయం గ్రహించి- "అబ్బెబ్బె! అలాటి మాలిన్యం ఏది కాదండీ-తెల్లకాగితాలు దస్తా!' అనేవరికి శేషాచలానికింకా ఇంటరెస్టుండదు, చకచక వెళ్ళిపోతాడు.

అతడు వ్రసుకం కేలెండర్ల వేటలో వున్నాడు. అంచేత ఉత్తినే బాతాఖానీ పెయడం బొత్తిగా నచ్చదతనికి. బావుగంట మాట్లాడితే సింగిలీ షీట్ వెంకటేశ్వర్యుడి కేలెండరు పారిచాలి, అరగంట మీ శుభవ్యాసం వింటే అడుగున్నర పొడవు "స్నానసుందరి" కేలెండర్ పొందితీరాలి, నెల రోజుల నుంచి మీ అబ్బాయ్ తెలివిని, అమ్మాయ్‌ని పొగడుతూవచ్చే దానికి ప్రతిఫలంగా ఏ ఎయిరిండియా కేలెండరో రావాలి.

ఇవి శేషాచలం యొక్క వికార్యయిన ప్రమాణాలు. మనలో ఇలాంటి వేషాలు చిలాలు కోకొల్లలు.

ఈ కేలెండర్లు వెన్న కుండలయితే మనం మంథా చిల్లి కృష్ణయ్యలవుతాం అనగా- ఈ కేలెండర్లను అప్పనంగా పంచాడిస్తే వచ్చే ఆనందం త్రిల్, కొనుక్కుంటే రాదు.

మనుషులలో ఎన్నరకాలో ఈ కేలెండర్లలో అన్నరకాలుంటాయి జంతువులు పక్షులు, దేవుళ్ళు సినీనటులు తారామణులు ఎక్కువ దృశ్యాలు- ఇలాగ రకరకాల బొమ్మలుంటాయి. గోడలకి తగిలించేవి కొన్ని అయితే, టేబుల్‌మీద పెట్టుకునేవి కొన్ని— అందరికీ చూపెడితే, ఎక్కడ అడిగివట్టుకుపోతారోనని గుట్టగాఎక్కడ (కనిపించ మార్చిదాకా) దాచుకొని, అప్పుడప్పుడుమాత్రమే వేసికొన్ని....ఎగ్జిబిషన్‌లో ఇచ్చేవి, పరుగులు అమ్మేవి. పబ్లిక్ రిలేషన్స్ పెంపొందించేవి, ఇలాగ కలాలవారీగా వుంటాయి కేలెండర్లు.

"అందమూ ఉపయోగమూ రెండు కిత్తుల్లాటివి అని ఒక కేలెండర్ ఒరలో ఇమిడివి" అన్న పరిమపత్యాన్ని చెబుతున్నట్టుగా వుంటాయి. తదితరం నిష్ఠాతలు, పండుగలు తెలిపే తెలుగు కేలెండర్లు.... అందాలు ఒకటిలోపే మూగ కేలెండర్లు. ఎన్నివచ్చినా. ఎన్నివున్నా ఈ తెలుగు కేలెండర్ మాత్రం ఇంటికొక్కటి కావాలి దాన్నుమాత్రం "పెట" పదులకి రాకుండా కొనుక్కోవటం తెలుగు దేశానికి దూరమైనకొద్దీ మీకీ తెలుగు కేలెండర్ విలువ పెరుగుతుంది అమెరికాలో నయితే దీనిని అయిదేసి డాలర్ల కమ్ముతారేమో-!

పంచాంగాలా మొదటి పేజీలలోని ఉగాది పచ్చడి లెక్కాం ప్రకటనలాగే ఈ తెలుగు కేలెండర్ దిగువ ప్రకటించే నాహాత్యపు జాబితా చదవండి. బిల్ పవరుగా వుంటుంది

అంటే శేషాచలంగారూ! జనవరిలోల్లో తారీకు నాటికి కనిపించ తెలుగు కేలెండర్ సంపాదించకపోతారా జాగ్రత్త పట్టి జన్మలో వత్తిళ్లో తెలుగు నిమా నమ్మకిలయి పడతారు .... ఆ పైన మీ ఖర్మ।

జనవాక్యం

జనతా ప్రభుత్వం : ధరల పెరుగుదల

కేంద్రంలో కాంగ్రెసు పోయి జనతా ప్రభుత్వం వచ్చినా ధరలు మాత్రం విపరీతంగా పెరిగిపోతున్నాయి పూర్వపు కాంగ్రెసు ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలను గుర్తించకుండా, విదేశీ మారక ద్రవ్యంకోసం గుర్రాగా ఎగుమతులు చేసింది "పేలకోట్ల" విదేశీ మారకద్రవ్యం ప్రోగు చేసింది ఆ ద్రవ్యాన్ని పక్షమంగా, చుడుకుగా వినియోగించి, ప్రజావసర వస్తువులు దిగుమతిచేసి ధరల తగ్గుదలకు దన్ను తినుకోవాలి ఎగుమతులు తగ్గించి పెరిగిపోతున్న ధరలు తగ్గించాలి

విపరీతంగా పేరుకొనిపోయి వున్నవున్న విదేశీ ద్రవ్యాన్ని చుడుగు వినియోగించాలి. అనేక ప్రముఖులు సూచిస్తున్నారు గాని జనతాప్రభుత్వానికి ఆ విదేశీ నిధులను వినియోగించి ధరల తగ్గుదలకు తోడ్పడడం చేతకావడం లేదు

దేశంలో తినే ప్రజలు లేవట్టుగా. పుష్కరమైన ఆహార పదార్థాలు, రొయ్యలు, జీడిపప్పు, వగైరా ఈవాటికి ఎగుమతి చేస్తూనే వున్నారు. ఆ ఎగుమతుల కారణంగా వాటి ధరలు కాంగ్రెసు ప్రభుత్వ లోనాటికంటే సుమారు రెట్టింపు పెరిగాయి మధ్యతరగతివారు, పేద ప్రజలు వాటిని తినే యోగ్యత లేదంటున్నారు ప్రజలు ఎన్ని విజ్ఞప్తులుచేసినా. కేంద్రంలో వున్న జనతా ప్రభుత్వం, వినే స్థితిలో లేదు

కె ప్రసాదరావు రాజమండ్రి.

మోడిఫైడ్ రెగ్యులేషన్స్ గడువు పొడిగింపు

ఆంధ్ర విశ్వవిద్యాలయపు పాలకవర్గం ముఖ్యమైన సమస్యలలో ఒకటి వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం దీని విషయంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అమలాపురం తాలూకాకు వచ్చిన సందర్భంలో త్వరలో ఈ వంతెన నిర్మాణము చేయవిశ్వయించినట్టు వెల్లడించారు.

దానితో మా తాలూకాలోని వివిధవర్గాయకులు సమావేశమై అన్ని విధాలా రాజోలు-దొడ్డిపట్ల గోదావరి ప్రాంతంలో వంతెన నిర్మాణానికి తమ తమ అభిప్రాయములు చెప్పియున్నారు. రాజోలు తహసీల్దారు తాలూకా గ్రామపర్యంచిత అభిప్రాయము తీసికొని ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళారు. ఈ ప్రతిపాదిగ్గింలో రాజోలు-దొడ్డిపట్ల వశిష్ఠా గోదావరిపై వంతెన నిర్మాణానికి పూర్తి అంగీకారం తెలియచ్చినదైనది ప్రభుత్వం వశిష్ఠా గోదావరిపై వంతెన నిర్మాణం తక్షణం చేయుటం సర్వ విధాలా శ్రేయస్కరం. అంతేగాని స్థానిక అవసరాలను బట్టిగాని రాజకీయాలను పురస్కరించుకొనిగాని వశిష్ఠా నదిపై వంతెన నిర్మాణంలో ముఖ్యమంత్రి వేసు ప్రదేశంలో నిర్మాణం చేయాలని ఎవరైనా చూచించినప్పటికి, ఆర్థిక సంఖ్యాకుల అభిప్రాయములోనే కాకుండా, అన్ని విధాల అనుకూలమైన రాజోలు తాలూకా ప్రజల ప్రగతి కొరి రాజోలు-దొడ్డిపట్ల వశిష్ఠానదిపై వంతెన నిర్మాణం చేయుట సమంజసం

అల్లూరు జానకిరామరాజు,
చింతలపల్లి.

తుపాను ప్రాంతాలలో విద్యార్థుల సేవలు

నవంబర్‌లో సంభవించిన తుపాన్, ఉప్పెనలకు గురైన ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాంతాలలో విద్యాసంస్థలకు చెందిన కొంతమంది ఎన్ సి, సి; ఎన్ ఎస్ ఎస్, స్కౌట్లకు చెందిన విద్యార్థులు తుపాన్ సహాయ కార్యక్రమాల్లో పాల్గొని సేవ చేయడం చాలా ప్రశంసనీయం

సహాయకార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు యూనివర్సిటీ తదితర బోర్డుల పరీక్షలకు హాజరయ్యేవారికి కనీసపు పాస్ మార్కులకు 10శాతం మార్కులు తగ్గించగలరు కలపాలని, సేవచేసిన వారికి ప్రశంసా పత్రాలు, స్కాలర్‌షిప్పులు యివ్వాలని వీటికి సంబంధించిన సేవచేసిన ఉపాధ్యాయులకు అధికార ఇంక్రిమెంట్లు ఇవ్వాలని రాష్ట్ర గవర్నర్‌కు, విద్యాశాఖాధికారులకు ఎన్. సి. సి. అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను

పైవారి బలనే పోలీసువారితో కలిసి వాలంటీర్లుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నదుగా పనిచేసిన ఉద్యోగస్థులకు ఇంక్రిమెంటు ఇవ్వాలని, విరుద్యోగులైన హోంగార్డులకు ఉద్యోగావకాశాల్లో ప్రాముఖ్యత ఇవ్వాలని. ప్రశంసా పత్రాలు ఇచ్చి వారిని గౌరవించి గుర్తించాలని హోంగార్డు డి ఐ జి కి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మజ్జి జనార్దనరావు,
మచిలీపట్నం.

జపానుతుమ్మలు

దినపత్రికలకు సంబంధించిన ఉప్పెనలో అనేక మృత దేహాలు, జంతు కళేబరాలు జపానుతుమ్మపొదలలో చిక్కుకుపోయి నప్పుడు వాడు ఎంత దుర్భర పేనకు గురై దారుణ మరణం చెందారో ఊహించనలసిందే కాని, వివరించలేము.

సహాయ కార్యక్రమాల అమలుకు కూడా ఈ జపానుతుమ్మలు ఎంతో ఆటంకాన్ని కలిగిస్తున్నాయి అనేకమందికి ఈ తుమ్మముళ్లు గీచుకొని గాయాలు తగిలాయి. పునరావాస కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తక్షణం జపానుతుమ్మ చెట్లనన్నింటినీ ధ్వంసం చెయ్యాలి, ఆ ప్రాంతంలో ఇక మందెప్పుడూ జపానుతుమ్మచెట్లు పెరగకుండా కట్టుదిట్టం చేయాలని కోరుతున్నాను

చెన్నాప్రగడ హనుమంతరావు,
కొత్తగూడెం.

1977 డిసెంబర్ 29
గురువారం
శ్రీ వెంగళ నామ సంవత్సరం
మార్గశిర బ॥ చవితి: రా॥ 11-43 ఆశేష: రా॥ 7-40
వర్జ్యం: ఉ॥ 7-19 నుంచి 8-55 వరకు

1977 డిసెంబర్ 30
శుక్రవారం
శ్రీ వెంగళ నామ సంవత్సరం
మార్గశిర బ॥ పంచమి: రా॥ 12-31 మఘ: రా॥ 9-03
వర్జ్యం: ఉ॥ 8-22 నుంచి 10-03 వరకు
మరల తె॥ 5-20 నుంచి

చిత్రసీమ

కమల్‌హాసన్ తొలి తెలుగు చిత్రం

"అంతులేని కథ" నిర్మాత అరంగణ్లర్ బాలచందర్ దర్శకత్వంలో విశాఖపట్నం పరిసరాలలో న

రాష్ట్రప్రభుత్వం ఎల్లప్పుడూ బాధితులకు అండగా వుంటుంది: అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28-తుపాను బాధితుల సమస్యపై శాసనసభలో రెండు రోజులుగా జరిగిన చర్చకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సమాధానము, ఉద్యోగపూరితము, అవేదనారహితమైన సమాధానం మిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం తన్నుతాని పారిపోదని, పునరావాసం కల్పించి ప్రజలకు అండగానిలిచి ఆదుకుంటుందని ఆయన ఉద్ఘాటించారు.

విమర్శ అనేది "పెట్టుబడిలేని వరిగ్రాసు" వంటిదని, అడిగేవాడికి చెప్పేవాడు ఎల్లప్పుడూ తేలికగానే కనబడతాడని, విమర్శించేవారు రిక్లిలో కాని, హైదరాబాదులో కాని కనబడకుండా వున్నవారే తన్ను చేసిందంతా రాష్ట్ర ప్రభుత్వమే అని ఆయన తూటాగా చెప్పారు.

పారిపాటుని పైబ్యాన్ని కలవాడు తొలగించడంలో సహాయపడినప్పటికీ కోపం వచ్చిందని, మధ్యలో కొందరు దీనినొక వినోదాంశంగా చేసినప్పటికీ తాము అందులోకి దిగిదఱుగుకోలేదని ఆయన స్పష్టంచేశారు.

ప్రకృతంవారు తుపాను బాధితుల సమస్యలపై, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, రాజకీయ లాభాలకోసం విమర్శలు చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు.

రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర మంత్రి విమర్శను శ్రీ వెంగళరావు ప్రస్తావించి, ఆయన ఎప్పుడూ సముద్రం చూసి ఉండరని, కోస్తా ప్రాంతంలోను, గుంటూరులోను వున్న లక్షలాదిమందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చడం పార్యమయ్యే పనికాదని తెలుసుకోవాలని అన్నారు.

అమెరికా, జపాన్ దేశాలవారు తమ దుర్భటనను తెలివిజన్‌లో చూశారని, మనకు అధునిక పరికరాలు లేవందువల్ల ఆ దేశాలతో పోల్చుకోకూడదని ముఖ్యమంత్రి అన్నారు.

సహాయ కార్యక్రమాలలో ఎక్కడైనా పొరపాటు జరిగివున్నట్లయితే. మొత్తం మీద చాలా చురుకుగాను, సకాలంలో సహాయం అందజేయడం జరిగిందని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

అంటురోగాలు ప్రబలలేదని, కలరావల్ల ఏ ఒక్కరూ చనిపోలేదని, ఇది మన ఆరోగ్య, వైద్యశాఖకు మనస్సాక్షిగా ముఖ్యమంత్రి అభినందించారు.

ప్రభుత్వం తుపాను బాధితులకు చేస్తున్న, చేయబడుతున్న సహాయాన్ని గురించి ముఖ్యమంత్రి సభలో వివరించారు.

దళారీలు లేకుండా కుటుంబంలో ఎంత మంది వున్నారో అంత మందికి అన్ని వేలు బ్యాంకులో ఎకౌంట్ దిపాజిట్‌గా వేసి 'పాసుబుక్'లు ఇచ్చే ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

ఖైదీల విడుదల

శాసనసభలో అపూర్వమైన పని చేసిన శెట్టీలను మాతన వంపన్నరాదిరోజున విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

పులిగడ్డవద్ద ఒక అనాథ శరణాలయం ఏర్పాటుచేయనున్నట్లు, రజకులు, క్షౌరకులకు ప్రత్యేక సహాయం అందజేయనున్నట్లు, రైతులకు అవసరంగా దన సహాయం ఇవ్వనున్నట్లు కూడా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కేంద్రం ఇచ్చింది చాలదని, అయితే ఇచ్చినంతవరకు తీసుకొని తర్వాత అడగదలిచామని ముఖ్యమంత్రి అన్నారు.

ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డబ్బు ఎక్కువగా అర్చుపెడుతున్నామని కొంత మంది ప్రధాని మొరార్జీకి ఫిర్యాదులు చేశారని, ఆయన తనను వివరణలడిగగా, ఫిర్యాదులు పరైనవిగావని, అవసరమైతే విచారణ జరిపించమని చెప్పడంతో ఆయన నమ్మి, తన వివరణను అంగీకరించినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

అంతకు ముందు ప్రభుత్వం తుపాను బాధితులకు సకాలంలో చేసిన సేవలను రెవిన్యూమంత్రి శ్రీ వరహారెడ్డి కూడా వివరించారు.

"గార్లియన్", "టైమ్" మొదలైన కొన్ని అంతర్జాతీయ పత్రికలు రాష్ట్ర ప్రభుత్వ కృషిని ప్రశంసిస్తూ ప్రచురించిన వ్యాసాలను సభకు చదివి వినిపించారు.

న్యూఢిల్లీలో అఖిలభారత వార్తాపత్రికా సంపాదకుల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తున్న ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్

రాష్ట్రంలో 20 వేల మంది బెస్తలకు రెడ్‌క్రాస్ సొసైటీచే నైలాన్ వలలు

—కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి శ్రీ యాదవ్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 28— ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల దెబ్బతిన్న బెస్తలకు 20000మందికి నైలాన్ వలలను ఇవ్వనున్నట్టు కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి శ్రీ జగదాంబ ప్రసాద్ యాదవ్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ యాదవ్ నిన్న హైదరాబాద్ నుంచి ఇక్కడికివచ్చి కృష్ణాజిల్లాలో తుపాను దెబ్బతిన్న ప్రాంతాలను చూశారు.

అనంతరం విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ, తుపాను బాధితులను రెండుకోట్ల వ్యయంతో సహాయ కార్యక్రమాలను రెడ్‌క్రాస్ చేపట్టిందని చెప్పారు.

రెడ్‌క్రాస్ కేంద్ర కార్యాలయం ఇంతవరకు 825 మెట్రిక్ టన్నుల బియ్యం, 7-70 మెట్రిక్ టన్నుల పిల్లల ఆహారం, 45 మెట్రిక్ టన్నుల పాలపొడి, 26 వేల దుప్పటులు, 7500 చీరెలు, 10వేల రోకటులు, 7500 లుంగీలు, 6000 వస్త్రాలు, ప్రాకులు, పిల్లల దుస్తులు, రెండు వేల కెర్సీన్, 50 టార్పాలిన్‌లు, రెండువేల గుడారాలు, 5000 గృహపరికరాల పెట్టె పంపించింది. వీటి విలువ 31 50,000 రూపాయలని, ఇవికాక ఏడు లక్షలు నగదు రూపంలో పంపించిందని కేంద్ర మంత్రి వివరించారు.

గుంటూరు, ఖమ్మంజిల్లాలో ఎనిమిది మంది డాక్టర్లు వైద్య సహాయం చేస్తున్నారని, 3,80,000 రూపాయలు విలువ చేసే మందులు ఇతర రసాయనాలను రెడ్‌క్రాస్ కేంద్ర కార్యాలయం పంపించిందని, మరో లక్ష 25 వేల విలువచేసే మందులు వస్తున్నాయని ఆయన తెలియజేశారు.

వికలాంగులైన వెయ్యిమందికి కృత్రిమ అవయవాలు సమకూర్చడానికి, వీరికి ఒక్కొక్కరికి 500 రూపాయలు ఇవ్వడానికి రెడ్‌క్రాస్ పంపిణీదశ తెలిపిందని ఆయన చెప్పారు.

మొన్న బందరు ప్రాంతం పర్యటనలో రంగాబాయమ్మపేట, క్రాపేట, మరియమ్మపేట, కల్యాణపురం గ్రామాల ప్రజలకు రేషన్ కిరిపివేయడం గురించి చేసిన ఫిర్యాదులను కలెక్టరు దృష్టికి తెచ్చారు. ఉప్పెన దెబ్బతిన్న గ్రామాల ప్రజలకు ఇచ్చిన సౌకర్యాలను తుపాను బాధితులకు కూడా విస్తరింపజేయవలసిం ఆయన కలెక్టరును కోరారు.

కృష్ణపట్నం పొలాలలో దళితుడు తొంగింపు, కాళ్వాల మరమ్మతులు, వర్షిడీ అందజేయడంవంటి విషయాలలో జరిగిన పురోగతి గురించి కేంద్రమంత్రి జిల్లా కలెక్టరును అడిగి తెలుసుకున్నారు. పెద్ద రైతులకు, చేతివృత్తులవారికి కూడా అవసరమైతే వసతులు కొనగోలు చేసుకోవడానికి సహాయం చేయవలసిందని కలెక్టరుకు ఆయన సలహా ఇచ్చారు.

సమ్మెవల్ల బ్యాంకులలో విపరీతమైన రద్దీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 28— రేపటి నుంచి నిల్చింది సమ్మె దృష్ట్యా, నిన్న, నేడు కూడా ఇక్కడి బ్యాంకుల ముందు డబ్బు డ్రాచేయడం కొలా ఎక్కువగావుంది. డబ్బు తీసుకోవడం, పంపించే వారితో నేడు పెక్కు బ్యాంకుల ప్రాంగణాలు మామూలు రోజుల కంటె రద్దీగా వున్నాయి.

వచ్చే రెండు రోజులలో చేసుకోవలసిన పని కొలా మంది నేడు పూర్తి చేసుకున్నట్లు కనిపిస్తున్నదని ఒక బ్యాంకు మేనేజరు అన్నారు. బ్యాంకులు, నిల్చింది సమ్మె ప్రభుత్వోద్యోగులకు కూడా నిన్న, నేడు జీతాలు ఇవ్వాడా చేశారు.

ఇలా వుండగా బ్యాంకు ఉద్యోగులు రేపటిమంచి సమ్మెకు సిద్ధమవుతున్నారు. కార్మిక హక్కులు, బోనస్, పార్టుల పునర్వ్యవస్థీకరణ, వేతనాల గురించి చర్చలు జరపాలన్న కోర్కెలకు మద్దతుగా సమ్మె జరగవలసిందని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు రేపటి నుంచి సమ్మె జరగనున్నది.

ఇండియన్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. నారాయణరావు ఒక ప్రకటనలో, 29 వ తేదీన నాలుగు గంటల సమ్మె తర్వాత వరిలోకి లాసవసరంలేదని, పూర్తి రోజు జీతం తగ్గిస్తామని బ్యాంక్ మేనేజ్‌మెంట్ చెప్పినప్పటికీ, బ్యాంకు ఉద్యోగుల సంఘం సభ్యులందరూ ధరణ ప్రారంభ కాలంలో హాజరయ్యేటట్లు సంతకం చేసిన తర్వాత సమ్మెలో పాల్గొనవలసిందని, కాబట్టు గంటల సమ్మె తర్వాత విధులకు హాజరుకావలసిందని విజ్ఞప్తిచేశారు.

అర్స్ మంత్రివర్గం రద్దుకు 103 మంది ఎం.ఎల్.ఎ.ల విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 28— కర్ణాటక అసెంబ్లీకి చెందిన 103 మంది సభ్యులు నేడు రాష్ట్రగవర్నర్ శ్రీ గోవింద నారాయణ్‌ను కలుసుకొని తక్షణమే రాష్ట్రపతి ప్రభుత్వాన్ని రద్దు చేయవలసిందిగా కోరడంతో ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ మంత్రివర్గం నిన్న దాదాపు పైవారిలో స్థితిలో పడిపోయింది.

వీరిలో అరవై మంది కాంగ్రెసు సభ్యులు కాగా, 43 మంది జనతా ప్రతినిధికి చెందినవారు.

58 మంది కాంగ్రెసు ఎం, ఎల్. ఏ లు వంతకాలు చేసిన విసతి పత్రం తమకు అందిందని, వారిలో 54 మంది తమను కలుసుకున్నారని, వీరుకాక మరి ఆరుగురు రాష్ట్ర మంత్రివర్గం రద్దుకు, కోరుతూ తనకు లేఖలు వ్రాశారని శ్రీ నారాయణ్ పేర్కొన్నారు. శ్రీ అర్స్ మంత్రివర్గాన్ని రద్దుచేయాలని కోరుతూ 43మంది ప్రతిపక్ష సభ్యులు తనను కలుసుకున్నారని కూడా ఆయన అన్నారు.

"మామూలుగా పాలక పక్షం బలాన్ని శాసనసభలోనే పరీక్షించడం జరుగుతుందని, కాని, పాలకపక్షం రాయపడు పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో ఇప్పుడు ఒక ప్రత్యేక పరిస్థితి ఉత్పన్నమైందని శ్రీనారాయణ్ అన్నారు.

అయితే, పాలకపక్షం బలాన్ని తన్నని పరిగా శాసన సభలోనే పరీక్షించవలసిన అవసరం లేదని, అనేక ఇతర విధాలుగా దానిని పరీక్షించవచ్చునని ఆయనఅన్నారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ రాజీనామా చేయమని ముఖ్యమంత్రిని కోరే హక్కు తనకులేదు. అయితే, రాజ్యాంగ విధానపరం మేరకు తాను నిర్ణయం గైకొంటానని అన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకు అనుగుణంగానే తాను నిర్ణయం గైకొంటానని ఆయన హామీ ఇచ్చారు.

అర్స్ సస్పెన్షన్ పట్ల ఎ.పి.సి.సి. హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 28— పార్టి నుంచి శ్రీ దేవరాజ్ అర్స్‌ను సస్పెండు చేస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి గైకొన్న నిర్ణయపట్ల రాష్ట్ర ఏ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ రహ్మతుల్లా, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు వగడ కోటయ్య, రోశయ్య, ఎన్. వి. నారాయణ జి వంజీవరెడ్డి, నిన్నటి నేడు కోటేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇది ఏకాభిప్రాయ నిర్ణయమని వారు అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్‌లో చీలిక కల్పించింది శ్రీ రెడ్డి, శ్రీ చవాన్‌లేనని అర్స్ ఆరోపణ

మూడుముక్కలైన కాంగ్రెసు కార్యవర్గం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28-నిన్న రాత్రికల్లా పంపించిన సమాచారాలను బట్టి కాంగ్రెసు కార్యవర్గానికి చెందిన మొత్తం 21మంది సభ్యులు మూడు వర్గాలుగా ఏర్పడినట్లు అవి పిస్తున్నది.

వీరిలో పది మంది అధిష్ఠానవర్గం అనుకూలురు కాగా, ఎనిమిది మంది ఇందిరా గాంధి వర్గానికి చెందినవారు. కాగా, మిగతా ముగ్గురూ పరిమైక్యతపట్ల మొగ్గు చూపుతున్నారు.

ఇందిరా గాంధి వర్గానికి చెందిన ఎనిమిదిమంది (ఆమెతో సహా) కార్యకర్తగానికి రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాలను ఆమోదించడానికి తామ్యతిరేకమని వీరు ముగ్గురూ పేర్కొన్నారు.

రాజీనామాలను తాము తొందరపడి ఆమోదించలేమని, రేపటి కార్యవర్గ సమావేశంలో కూడా ఈ విషయమై ఎలాంటి నిర్ణయం గైకొనరని జరగనని అధిష్ఠానవర్గం ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

ఎన్. సి. సి. ఉద్యోగి ఆత్మహత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 28— నిన్న ఉదయం ఇక్కడ చుట్టుగుంటల ప్రాంతంలో ఎదన పంపడు పోలీసు స్టేషనుకు ఎదురుగా వున్న ఎన్. సి. సి. కార్యాలయంలో ఒక ఉద్యోగి చెట్టుకు ఉరిపేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆ కార్యాలయంలో స్వీపర్‌గా పని చేస్తున్న భూపతి జంధయ్య అనే వ్యక్తి గృహ కలహాల కారణంగా నిన్న ఉదయం పనిలోకి వచ్చి అవరణలో పెనుకవైపున వున్న సపోటా చెట్టుకు ఉరిపోసుకున్నట్లు పోలీసులు చెప్పారు. మృతునికి ఇద్దరు భార్యలు. ఏడుగురు పిల్లలు వున్నట్లు వారు చెప్పారు.

ఎదన టౌన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ డి. యోగ్యంతరావు సంఘటన జరిపి కేసును పరీక్ష నిమిత్తం ప్రభుత్వ అనువత్రికి పంపారు. పట్టణ డి. ఎస్. పి. శ్రీ కె. వెంకటేశ్వర్లు కర్యపరీక్షణలో తూర్పు వర్కిల్ ఇన్‌స్పెక్టరు అధ్వర్యంలో దర్యాప్తు సాగుతున్నది.

కొమ్మారెడ్డి ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

సభ్యులు కలవరం చెందుతున్నారని ఆయన తన ప్రకటనలో అన్నారు

శ్రీమతి గాంధి క్రిమినల్ పార్టీ మెంటు ఎన్నికలలో ఉత్తరభారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావ బాగా దెబ్బతినిపోయిందని, దీనివల్ల తగిన పునర్యుద్ధరించవలసివుందని శ్రీ కొమ్మారెడ్డి అన్నారు.

అయితే దురదృష్ట వశాత్తు పార్టీని పునర్నిర్మించడం, దాని బాధ్యతల్ని కాపాడడానికి ఐదుగురు, శ్రీమతిగాంధితో సహా పలువురు కాంగ్రెసు నాయకులు కాంగ్రెసును వీడదియడానికి కృషి చేస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు

షా కమిషన్ విచారణలో రోజురోజుకు వెలువడుతున్న అంశాల దృష్ట్యా, ఇదివరకటి పలు ఆరోపణలు ప్రజావిశ్వాసం లేదని శ్రీమతి గాంధి గుర్తించాలని ఆయన హెచ్చరించారు.

ఆత్యయిక స్థితి కాలంలో ఢిల్లీలో సుందర వనం చేయడానికి, కుటుంబ నియంత్రణ అమలుకు పేదలను ఏ విధంగా బాధలు పెట్టింది ఏడిన భారతదేశంలోని హరిజనులు, ఇతర వెనుకబడినవారు ప్రజాస్వామ్యం కూడా ఏ రోజుకారోజు అవగతమౌతూ వున్నదని శ్రీ కొమ్మారెడ్డి తమ ప్రకటనలో తెలిపారు.

వాతావరణం

హైదరాబాద్, డిసెంబర్ 28— రాష్ట్రంలో వాతావరణం పొడిగా వుంది. నిన్నటి 48 గంటలలో వాతావరణం పొడిగా వుంటుంది.

నగరంలో వాతావరణం: గరిష్ఠం: 29 డిగ్రీలు, కనిష్ఠం: 16 డిగ్రీలు, 'గాలిలో తేమ: 29 శాతం.

అస్సాం నెహ్రూసేవక్ సంఘ అధ్యక్షుడు శ్రీ ఎన్.సి. శాస్త్రి కర్ణాటక మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో 27వ తేదీ ఉదయం మరణించినట్టు వార్త.

కేంద్ర సహాయం

[1 వ పేజీ తరువాయి]

వాతావరణ శాఖ హెచ్చరికలు తెలిసికూడా రైళ్ళు నడిపారు. ఎక్కడి రైళ్ళు అక్కడ ఆగిపోయాయి. ప్రయాణీకులకు రాష్ట్ర ప్రభుత్వం ఆహారం సరఫరాచేసింది. దాని కోసం రాష్ట్రప్రభుత్వ అధికారులు ఎంతో శ్రమపడ్డారు. రైలు పట్టాలు కొట్టుకు పోయాయి. టెలిఫోన్ సంబంధాలు విచ్ఛిన్నమైనాయి.

టెలిఫోన్ సంబంధాల పునరుద్ధరణలో కేంద్రం సైన్యం చొచ్చి ఎన్నోరోజులకు పునరుద్ధరించింది. కాని రాష్ట్ర ప్రభుత్వం వాలుగురోజులలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించింది. రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన కాంట్రా రద్దుచేయాలని విమర్శిస్తున్నారు. మరి కేంద్రం విపరీతమైన కాంట్రా కేంద్ర ప్రభుత్వంకూడా రాజీనామా ఇవ్వాలా"అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

సస్పెండ్ అయిన దృష్ట్యా అర్స్ కొనసాగింపు తగదు

కర్ణాటక గవర్నర్‌కు శ్రీ కె. హెచ్. పాటిల్ విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబర్ 28— కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ కాంగ్రెసు నుంచి సస్పెండ్ అయిన దృష్ట్యా ఆయన ఇక ఏ మాత్రం కాంగ్రెస్ వాది కాదని, కనుక ఆయన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి నాయకుడుగా కొనసాగరాదని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. పాటిల్ నిన్న రాష్ట్ర గవర్నరును కలుసుకుని చెప్పారు రాజ్యాంగం ప్రకారం శ్రీ అర్స్‌ను అధికారం నుంచి తొలగించడం మొదటిగా తీసుకోవలసిన చర్య అని శ్రీ పాటిల్ వాదించారు. ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తే లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని అర్థు చేస్తారని ఆయన అన్నారు

తనను కలుసుకున్న శాసనసభ్యుల సమక్షంలో గవర్నర్ శ్రీ గోవిందనారాయణ్ "మీరు ఎందుకు తొందరపడుతున్నారు. కొద్ది రోజులలో జరగనున్న అసెంబ్లీ సమావేశంలో బలాబలాలు తేల్చుకోవచ్చు గదా" అని ప్రశ్నించారు.

కాంగ్రెసుకు రాష్ట్ర అసెంబ్లీలో 151 మంది సభ్యులున్నారని, అయితే తనవద్దకు వచ్చిన కాంగ్రెస్ సభ్యులు 51 మందేనని గవర్నరు అన్నారు.

151 మంది కాంగ్రెస్ సభ్యులలోను శ్రీ అర్స్‌తో సహా ముగ్గురు మినహా, మిగిలిన వారంతా కాంగ్రెసును బలపరుస్తామని శ్రీ పాటిల్ చెబుతూ, రాజ్యాంగం ప్రకారం అనుచితమైన చర్య అని శ్రీ పాటిల్ వాదించారు ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తే లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని అర్థు చేస్తారని ఆయన అన్నారు

తనను కలుసుకున్న శాసనసభ్యులు మద్దతించి గవర్నర్ శ్రీ గోవిందనారాయణ్ "మీరు ఎందుకు తొందరపడుతున్నారు. కొద్ది రోజులలో జరగనున్న అసెంబ్లీ సమావేశంలో బలాబలాలు తేల్చుకోవచ్చు గదా" అని ప్రశ్నించారు.

కాంగ్రెసుకు రాష్ట్ర అసెంబ్లీలో 151 మంది సభ్యులున్నారని, అయితే తనవద్దకు వచ్చిన కాంగ్రెస్ సభ్యులు 51 మందేనని గవర్నరు అన్నారు.

151 మంది కాంగ్రెస్ సభ్యులలోను శ్రీ అర్స్‌తో సహా ముగ్గురు మినహా, మిగిలిన వారంతా కాంగ్రెసును బలపరుస్తామని శ్రీ పాటిల్ చెబుతూ, రాజ్యాంగం ప్రకారం అనుచితమైన చర్య అని శ్రీ పాటిల్ వాదించారు ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తే లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని అర్థు చేస్తారని ఆయన అన్నారు

తనను కలుసుకున్న శాసనసభ్యులు మద్దతించి గవర్నర్ శ్రీ గోవిందనారాయణ్ "మీరు ఎందుకు తొందరపడుతున్నారు. కొద్ది రోజులలో జరగనున్న అసెంబ్లీ సమావేశంలో బలాబలాలు తేల్చుకోవచ్చు గదా" అని ప్రశ్నించారు.

చెన్నారెడ్డి ఢిల్లీపయనం

[1 వ పేజీ తరువాయి]

రెండు బోగీలను ఢిల్లీకి రిజర్వుచేసినట్టు తెలుస్తున్నది.

శ్రీ పి.వి. నరసింహారావు అనుయాయి అయిన ఒక మంత్రి ఢిల్లీ వచ్చినప్పుడు పాల్గొనగలరని భావిస్తున్నారు. ఇందిరా గాంధి అనుకూల వైఖరిని కనబరిచే మిగతా రాష్ట్ర మంత్రులు ప్రస్తుతానికి ఇక్కడే వుండి పరిస్థితి ఏమి విస్ఫోటనమందో చేసి చూడాలని అభిలషిస్తున్నారు.

ఇది ఇలా వుండగా, కాంగ్రెసులోని వివిధ వర్గాల వారిలో, వీరిసంఖ్యంత ఎక్కువ సంఖ్యలో కాంగ్రెసు వాదులను తమ శిబిరాలలోనే చేర్చుకోవాలన్న తీవ్ర పంతం కనిపిస్తున్నది

మన రాష్ట్రంలోని మొత్తం 44 మంది ఎం.పి.లు సభ్యులుగాను కనీసం పది మందైన వారిని పదవులకు రాజీనామా చేయాలని ఇందిరా గాంధి అనుకూల వర్గంవారు నమ్మకంతో వున్నారు.

శ్రీ టి. అంజయ్య, శ్రీమతి పరోమణి పులిరెడ్డి, ఇందిరా గాంధి వర్గానికి చెందిన పరిశీలకులు ప్రముఖులు రేపు ఢిల్లీలోనే దేరి వెళతారు.

ఢిల్లీ సదస్సు ఏర్పాటు పట్ల పలువురునాయకులనిరసన

మద్రాసు, డిసెంబర్ 28— తమిళ యుక్ ఆచార్య వేదు రాష్ట్రంలో వివాదు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్నటి. పార్లమెంటు సభ్యుడు శ్రీ శివ. కోవలరాండు ఇందిరా గాంధి వర్గం ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొనడం లేదని ప్రకటించారు. పార్టీ జరిగి చీలడం తప్పని పరిస్థితి తమ పార్టీ తరఫున ఉంటామన్నారు. పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పార్టికి కృషిలకు మధ్య ఎంపిక చేసుకోవలసి వస్తే పార్టీని ఎన్నుకోవలసి వస్తే వారిని అయితే మెజారిటీ సభ్యులు క్రమశిక్షణగా ఇందిరాగాంధి వాయకత్వాన పార్టీ చీలకుండా ఉండాలని కోరుతున్నారని వారు అన్నారు.

శ్రీ కరుణానిధికి తంతి పూర్వకంగా ఆహ్వానం అందింది. తాను సదస్సుకు వెళ్ళడంలేదని చెప్పారు. శ్రీ కోవలాం తాను అమెరికా అధ్యక్షుడు కార్టర్ పార్లమెంటు సభ్యులనుద్దేశించి ప్రసంగించే సమావేశానికి హాజరవుతానని, సదస్సుకు హాజరు కానని చెప్పారు. శ్రీ స్వర్ణ సింగ్ లాంటివారు రాజీ ప్రయత్నాలు విరమించనలేదని, అదుపుతప్పి పరిస్థితిలో లొంగకుండా సదస్సును విరిలోలాలపాలు వాయిదా వేసి ఉండవలసిందని శ్రీ కరుణానిధి అన్నారు శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా లిఖితపూర్వకంగా చేసినట్టుగా కర్ణాటకలో తమిళనాడు పి.సి.సి. కార్యవర్గ సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయాలని శ్రీ కరుణానిధి కోరారు.

తమిళనాడు లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 28-ఇప్పటి పరిస్థితి కన్నా ఏ పరిస్థితులలోను పార్టీ చీలకుండా సంరక్షించుకోవలసిందని తమిళనాడు లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నేడు కాంగ్రెసులోని ప్రత్యేక వర్గాలకు విజ్ఞప్తి చేసింది.

శ్రీ రాజమల్లు ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 28— వెంగళరావు మంత్రివర్గం నుంచి ఇటీవల రాజీనామా ఇచ్చిన శ్రీ కె. రాజమల్లు, కార్యవర్గం సభ్యత్వానికి ఏడుగురు రాజీనామా ఇవ్వడంవల్ల పార్టీ "వాస్తవ సమీకరణ"కు మార్గం ఏర్పడిందని అన్నారు.

శ్రీ ఓనాయక్ ఆచార్య విజ్ఞప్తి

ఉపవేశ్వర్, డిసెంబర్ 28— ఢిల్లీలో ఏర్పాటుచేసిన కాంగ్రెసువాదుల జాతీయ సదస్సులో పాల్గొనవద్దని ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు శ్రీ బిజూ పట్నాయక్ ఆచార్య వేదు రాష్ట్రంలోని కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ దేవరాజ్ అర్స్‌ను పార్టీనుంచి సస్పెండ్ చేసినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు

ఢిల్లీ పి.సి.సి. నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28— కాంగ్రెసు పదుల జాతీయ సదస్సుకు తాము ఆతిథ్యం ఇవ్వబోవంలేదని, ఏర్పాటు చేసిన సదస్సుతో తమకు సంబంధంలేదని ఢిల్లీ పి.సి.సి. నిన్న ప్రకటించింది

ఆ ప్రకటనపై ఉపాధ్యక్షుడు శ్రీ టి. బోహన్‌లాల్, ప్రధాన కార్యదర్శులు సంతకాలు చేశారు.

సదస్సు విషయంలో ఎలాంటి నిర్ణయం చేయలేదని అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

బీహార్ మాజీ ముఖ్యమంత్రి పి మార్పు

పాట్నా, డిసెంబరు 28-కాంగ్రెసులో చీలికకు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రయత్నిస్తున్నారని బీహార్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి నాయకుడు శ్రీ కె. కరుణాకరన్ నిన్న రాత్రి విలేకరులకు తెలిపారు.

శ్రీ రాజమల్లు ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 28— వెంగళరావు మంత్రివర్గం నుంచి ఇటీవల రాజీనామా ఇచ్చిన శ్రీ కె. రాజమల్లు, కార్యవర్గం సభ్యత్వానికి ఏడుగురు రాజీనామా ఇవ్వడంవల్ల పార్టీ "వాస్తవ సమీకరణ"కు మార్గం ఏర్పడిందని అన్నారు.

భుట్టో భార్య డిటెన్షన్

రావల్పిండి, డిసెంబరు 28— పాకిస్తాన్ మాజీ ప్రధాని భుట్టో భార్య బేగం నుస్రత్ భుట్టోను నిన్న డిటెయిన్ చేసినట్టు పోలీసులు ప్రకటించారు. ఆమె పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు.

వ్యాఖ్యానించడానికి శ్రీ కరుణాకరన్ పై ముఖ్యం

కొచ్చిన్, డిసెంబరు 28— కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఇందిరా గాంధి వర్గానికి చెందిన రాజీనామా ఇచ్చినదానిపై వ్యాఖ్యానించడానికి కేరళ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి నాయకుడు శ్రీ కె. కరుణాకరన్ నిన్న రాత్రి నిరాకరించారు.

వ్యాఖ్యానించడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి పై ముఖ్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28— కాంగ్రెసు కార్యవర్గ సభ్యత్వాలకు మరి ఏడుగురు రాజీనామా ఇచ్చిన విషయంపై వ్యాఖ్యానించడానికి కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీబ్రహ్మానంద రెడ్డి నిరాకరించారు.

దావలెను

ఆంధ్రజ్యోతి దినపత్రిక, వారపత్రిక, జ్యోతిచిత్రలకు వారి స్వంత కార్యాలయానికి విక్రయించుటకు ఈ క్రింది కేంద్రముల నుండి న్యూసు వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
రాజమండ్రి	నెల్లూరు
ప్రకాశం	పెల్లగొండ
నరసారావుపేట	"
మచ్చగూడెం	"
హనుమకొండ	ఖమ్మం
జమ్మికుంట	కరీంనగర్
నిజామాబాద్	"
పాలకుర్తి	"

సర్క్యులేషన్ మేనేజర్

"ఆంధ్రజ్యోతి" విజయవాడ-10

అర్స్‌పై ఆరోపణ

[1 వ పేజీ తరువాయి]

శ్రీ రెడ్డి యింతకు ముందే సస్పెండ్ చేశారు.

వంశాయిషీ నోటీసులో పార్టీ నుంచి "బహిష్కరణ" క్రమశిక్షణ అర్థంగా మారిందారని ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాజు నేడు విలేకరులతో మాట

గ్రామ పంచాయతి కార్యాలయము,
బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా.
టెండరు ప్రకటన

ఆర్. ఓ. పి. నెం. 98/77 తే 28-12-1977 ది.

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారిగారిచే గాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని, యీ దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకు, మరియు సరఫరాలకు. గ్రాక్టరు రిపేర్లకు తే. 10-1-78 ది మంగళవారము సాయంకాలము 4-00 గంటల కరకు సీలు పెండర్లు స్వీకరింపబడి అదేరోజున హాజరైన పెండరుదార్ల సమక్షమున 4-30 గంటలకు తెరువబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయువేళలయందు తెలిసికొనవచ్చును.

క్ర. నెం.	వివరము	ఎస్టిమేటు మొత్తము	చెల్లింపబడవలసిన దరావతు
		రూ.	రూ.
1.	గాంధినగర్ గిరిజా టాకీస్ వెనుక పాత డ్రయిను రిపేరు	1400-00	70-00
2.	కొత్త కాపిపాలెంలో బోరింగు వద్ద నుంచి పాడు దల కాలువ వరకు డ్రెయిను నిర్మాణము	900-00	45-00
3.	2'—0"×1'—6"×0—4" కొలతలుగల పంద అర్. వి సి. సిమెంటు స్లాబులు వప్పలు చేయుట	1700-00	85-00
4.	మలిదేవికి, బస్టాండు ఉత్తరపు వైపున రివిట్ మెంటు రిపేరు చేయుట	2000-00	100-00
5.	బుచ్చి-వెన్నూరు రోడ్డులో వగడవెట్టి బావికి పడమర వైపునమన్న వీధిలో పైపు లైనువేసి పబ్లిక్ టాప్ కట్టుట	850-00	45-00
6.	ఓంపెంబారి వీధికి సిమెంటురోడ్డు వేయుట	3 900-00	195-00
7.	మొబ్బదొడ్లవారి వీధికి సిమెంటు రోడ్డు వేయుట	4,000-00	200-00
8.	గిరిజాటాకీసు తూర్పు వీధిలో డ్రెయిన్ కట్టుట	4,500-00	225-00
9.	హరిజనవాడలో మెటల్ రోడ్డు రిపేరు చేయుట	3000-00	150-00
10.	దొడ్లవారి వీధి తారు రోడ్డుకు కాండ్ సీలింగ్ చేయుట	2200-00	110-00
11.	బ్రాహ్మణ వీధి తారు రోడ్డుకు కాండ్ సీలింగ్ చేయుట	2300-00	115-00
12.	విశ్వ బ్రాహ్మణ వీధి తారు రోడ్డుకు కాండ్ సీలింగ్ చేయుట	2700-00	135-00
13.	కోవేరు తూర్పు వీధి తారురోడ్డుకు కాండ్ సీలింగ్ చేయుట	1500-00	75-00
14.	కోవేరు పడమర వీధి తారురోడ్డుకు కాండ్ సీలింగ్ చేయుట	1700-00	85-00
15.	పంచాయతి పార్కుకు కావలసిన పూల మొక్కలు వప్పలుచేయుట	—	25-00
16.	పంచాయతి సిబ్బందికి కాది కాకి యూనిఫారములు వప్పలుచేయుట	—	25-00
17.	పంచాయతి బ్రాక్టరు రిపేరు చేయుట	—	25-00
18.	పంచాయతి పార్కువద్దకు 5'-0" ఎత్తుగల గాంధి శంకరుల విగ్రహములు స్థాపించుట	—	25-00

(సం.) వి. క్రిష్ణయ్య, బి. ఎ.
కార్యనిర్వహణాధికారి,
గ్రామపంచాయితి, బుచ్చిరెడ్డిపాలెం,
నెల్లూరు జిల్లా

తెనాలి మునిసిపాలిటి
ఆస్తిపన్ను నోటిఫికేషను

నె. 10810/77 తేది: 23-12-77.

సవరించబడిన 1965 సం. పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము (Act VI Of 1965)లోని 81, 83, 85 మరియు 91వ సెక్షనుల ననుసరించి చేయబడిన ప్రకటన.

సవరించబడిన 1965సం. పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 81వ సెక్షను ననుసరించి తూనన్నందికి తెలియజేయునదేమనగా.

తెనాలి పురపాలక సంఘమువారు ది. 17-10-77 నెం-514 గల తీర్మానములో ప్రభుత్వ ఆర్డినెన్సు నెం. 12/77 ననుసరించి, సవరించబడిన ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 85వ సెక్షను నందలి 2వ సబ్ సెక్షను నందు వివాహము మరియు వివాహేతర గృహములపై నిర్దేశించబడిన గరిష్ఠ పరిమితుల పేరకు మరియు అదే చట్టములోని 81వ సెక్షను ప్రకారము తెనాలి మునిసిపల్ పరిహద్దులలోగల ఇరవై మీద సంవత్సరపు అద్దె విలువపై సంవత్సరపు ఆస్తిపన్ను ది 1-4-77 నుండి ఈ క్రింది విధముగా విధించి వసూలు చేయుటకు నిర్ణయించియున్నారు కావున ది. 1-4-77 నుండి మరల మార్పు చేయువరకు ఈ క్రింది విధముగా తెనాలి మునిసిపల్ పరిహద్దులలోని వివాహము మరియు వివాహేతర గృహములపై సంవత్సరపు ఆస్తిపన్ను విధించి వసూలు చేయబడునని తెలియ జేయుటమైనది.

ఆస్తిపన్ను వివరములు

ది 1-4-77 నుండి వివాహము మరియు వివాహేతర గృహములపై సంవత్సరపు అద్దెవిలువ ప్రాతిపదికపై విధించు సంవత్సరపు పన్ను.

ఆస్తి పన్ను వివరము	31-3-77 వరకు వివాహము మరియు వివాహేతర గృహములపై అమలులోనున్న పన్ను రేటు	వివాహ గృహములపై 1-4-77 నుండి అమలులోకివచ్చు పన్ను రేటు	వివాహేతర గృహములపై 1-4-77 నుండి అమలులోకివచ్చు పన్ను రేటు
1. జనరల్ టాక్స్	1[illegible] %	5 2[illegible]%	11 %
2. వాటరు టాక్స్	3 %	3 00%	3.00%
3. రైస్పేజి పన్ను	3 %	3.00%	3.00%
4. లైటింగు పన్ను	4 %	4 00%	4 00%
5. డ్రైనేజీ పన్ను	5 %	5 00%	5 00%
6. విద్య పన్ను	3 9[illegible] %	3 90%	3.90%
7. లైబ్రరీ పన్ను	1.04%	0.80%	1.04%
(జనరల్ టాక్సుపై ప్రతి వందు రూపాయికి 4 పైసలు చొ. పు.			
	30 94%	24 95%	30 94%

సవరించబడిన చట్టములోని 88 (5) సెక్షను ప్రకారము తెనాలి మునిసిపల్ కౌన్సిల్‌వారి ది 17-10-77 నెం 51[illegible] తీర్మానము ననుసరించి ది. 1-4-77 నుండి వివాహ గృహములపై నెంకత్సరపు అద్దె విలువ రు. 100 లకు మించిన కాటపై ఆస్తిపన్ను మినహాయింపు చేయుటమైనది

మరియు ప్రభుత్వ ఆర్డినెన్సు నెం 14/77రు ననుసరించి తెనాలి మునిసిపల్ కౌన్సిల్ వారి ది. 4-11-77 నెం [illegible]64రు తీర్మానము ప్రకారము లీగడ వసూలు చేయుచున్న ఆస్తిపన్నుపై వర్తించి ది 1-4-77 నుండి రద్దుచేయుటమైనది.

పై ప్రకటనలోని మార్పులు కేవలము ఆస్తిపన్ను రేటుకు మాత్రమే వర్తించును.

(సం) ఎన్. బాలకృష్ణారావు,
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు,
తెనాలి మునిసిపాలిటీ.

జనతా కార్యకర్తలకు శ్రీ అద్వానీ హితవు

కిలక్, డిసెంబరు 28 — సమైక్యతను పాటిస్తూ, జనతాపార్టీ విధానాలను, కార్యక్రమాలను ప్రజలకు వివరించవలసిందిగా కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి శ్రీ ఎల్. కె అద్వాని జనతాపార్టీ కార్యకర్తలకు ఉద్బోధించారు.

శ్రీ అద్వానీ ఇక్కడ జనతా పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అనేక కోర్కెలతో ఆశలతో జనతా పార్టీని ప్రజలు అధికారంలోకి తెచ్చారని. జనతా పార్టీ కార్యకర్త ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను గుర్తెరిగి ప్రజల కోర్కెలను తీర్చడానికి కృషి చేయాలని ఉద్బోధించారు.

లేని పక్షంలో జనతాపార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం పార్టీ గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగి మందని ఆయన ఉద్బోధించారు.

జనతా పార్టీలో విభేదాలు లేవని ఆయన స్పష్టం చేశారు. జనతాపార్టీలోని పూర్వ పక్షాలన్నీ పూర్తిగా ఐక్యం కాలేదని కొందరు అభిప్రాయపడవచ్చునేగాని అది సరియైన అభిప్రాయం కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో ప్రస్తుత పరిస్థితిని గురించి ఆయన ప్రస్తావిస్తూ, మాజీప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి మధ్య తీవ్రపోరాటం జరుగుతున్నదని అన్నారు. అన్ని స్థాయిలలోను జనతాపార్టీ కార్యకర్తలు ఐక్యత పాటించాలని ఆయన సలహా ఇచ్చారు.

ఏ రాష్ట్రంపైన కేంద్ర ప్రభుత్వం హెడ్‌దీని బలవంతగా రుద్దబోదని కేంద్ర పెట్రోలియం కెమికల్స్‌శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎన్, బహుగుణ 20వ తేదిన తన్న నూరులో చెప్పారు.

తుపాను బాధితుల సహాయార్థం కేంద్రం 200 కోట్లు ఇవ్వాలి
—శాసనమండలిలో సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28— కేంద్రం ఇప్పటికైనా మేల్కొని తుపాను బాధితులను ఆదుకోవడానికి రాష్ట్రానికి కనీసం రెండు వందల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని శాసనమండలిలో శ్రీ పాలడుగు వెంకటరావు (కాం) కోరారు.

రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఎన్నడూ కనీ వినీ ఎరుగని విపత్తు జరిగితే కేంద్రం ప్రోత్సాహకంగా ఎటువంటి సహాయదర్యలు తీసుకోలేదని శ్రీ వెంకటరావు విమర్శించారు.

తుపాను ఉప్పెనలపై విన్న మూడవ రోజు చర్చను శ్రీ వెంకటరావు ప్రారంభించారు. ఆయన తన ప్రసంగంలో కేంద్రాన్ని తీవ్రంగా విమర్శిస్తూ అసలు కేంద్రానికి మానవత్వం ఉందా అని ప్రశ్నించారు. శ్రీ వెంకటరావు విమర్శకు మధ్యలో జనతా సభ్యులు శ్రీ బలవంతరావు శ్రీ రామచారి జోక్యం చేసుకోవడంతో కొంతసేపు వాగ్వివాదం జరిగింది.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి ప్రభుత్వాన్ని నడిపే దమ్ముగాని, యాత్రాంగం గాని కేంద్రానికి లేదని అందుకే రాష్ట్రపతి పాలన పెట్టలేదని శ్రీ వెంకటరావు వ్యాఖ్యానించారు.

కృష్ణాజిల్లా నంతటిని తుపాను బాధిత ప్రాంతంగా పరిగణించి పూర్తి రెమిషను మంజూరుచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అధికార, అనధికారులతో పరిపూర్ణ విధానాలను ఏర్పాటుచేసి బాధితులకు పూర్తి పునరావాసం కలిగించడానికి పంచజీ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో ఇంతటి హోరెత్తి పోతున్నా జరిగితే ఎక్కడగల కేంద్ర హోంమంత్రి ఆరోజు హైదరాబాద్‌లో వుండికూడా ఏమీ మాట్లాడలేదు. పైగా ఇటీవల లక్ష మంది రైతుల సమక్షంలో ఢిల్లీలో పుట్టిన రోజు వేడుక ఘనంగా జరుపుకొన్నారని ఆయన విమర్శించారు.

జనతా సభ్యుడు శ్రీ ఎల్. ఎస్ రాజు చర్చలో పాల్గొంటూ తుపాను హెచ్చరిక ముందుగా తెలిసి నప్పటికి జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో విఫలం చెందడానికి గల కారణాలను, దానికి బాధ్యులైన వారిని గురించి తెలుసుకోవడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి స్థాయిలో ఒక విచారణ సంఘాన్ని కేంద్రం నియమించాలని కోరారు. దానికి సభలోని జనతాపార్టీ సభ్యులు కూడా అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. తుపాను ప్రాంతాలలో సహాయక చర్యలు గైకొనడంపై కేంద్ర మంత్రి శ్రీ బర్నాలా లోక్‌సభ, రాజ్యసభలలో చేసిన ప్రకటనలలోని అంశాలను శ్రీరాజు సభాధ్యక్షుడి దృష్టికి తెచ్చారు.

ఆరవ ఫైనాన్స్ కమిషన్ నిబంధనల ననుసరించే ప్రస్తుతం కేంద్రం సహాయాన్ని ప్రజాశాంతి మొత్తంలో అడ్వాన్స్‌గా ఇచ్చిందని దానిని గ్రాంట్ రూపంగా మార్చడానికి కమిషన్ నిబంధనలను సవరించే విషయాన్ని కేంద్రం పరిశీలిస్తుందని ఆయన తెలిపారు.

కృష్ణాజిల్లాలో ముఖ్యమంత్రి బందువులు ఎక్కువగావున్న పెనమలి గ్రామంలో రెండు గృహాలు కూలిపోతే, 42 వేల రూపాయల ప్రభుత్వ సహాయం మంజూరు అయిందని, దానికి ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ జలగం ప్రసాదరావు పదుకుబడి ఉపయోగించారని పత్రికలలో వార్త ప్రచురించాయని ఆయన ఆరోపించారు. ఆశ్రిత పక్షపాతానికి ఇదే నిదర్శనమని ఆయన అన్నారు

గృహాలు నిర్మించుకోవడానికి 150 రూపాయల మొత్తం చాలదని, కనీసం వెయ్యి రూపాయలైనా ఇవ్వాలని ఆయన సూచించారు

శ్రీమతి పాలిత్రిదేవి (కాం) ప్రసంగిస్తూ ఇకముందు వల్లపు ప్రాంతాలలో ఇళ్ళ స్థలాలను కేటాయించరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

శ్రీమతి కొండా పార్వతిదేవి (కాం) కూడా చర్చలో పాల్గొన్నారు.

అసెంబ్లీలో ఎలుకలపై చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు. డిసెంబరు 28— ఎలుకల బెడదపై విన్న అసెంబ్లీలో శ్రీ ఎం. వాగిరెడ్డి వేసిన ప్రశ్నపై చాలామంది సభ్యులు ఉపప్రశ్నలు వేసి అనేకసూచనలు చేశారు. ఎరలు పెంచుతున్నవి రెండుకాళ్ళ ఎలుకలకుమందు పెట్టే ఆలోచన వుందా అని శ్రీ సత్యనారాయణ వదేపల్లి అడిగితే మంత్రి శ్రీ పి.హెచ్. వెంకట్రావు నుంచి సమాధానం రాబట్టలేక పోయారు

చైనాకు ఎలుకలను ఎగుమతి చేయగూడదని శ్రీమతి తుళ్ళూరి బాయి అడుగుతుండగా ముఖ్యమంత్రి లేచి ప్రైవేట్ ఎజెన్సీస్ తీసుకుంటే అలానే చేయవచ్చునని అన్నారు.

కాంగ్రెస్ ఎలుకలు, జనతా ఎలుకలు వున్నాయని శ్రీ పి.వి.కె. రావు అంటుండగా, ఇండిపెండెంట్ ఎలుకలు లేవా అని మంత్రి తిప్పికొట్టారు.

శ్రీ జి. కోటయ్య, శ్రీ వాగిరెడ్డి శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ పీటర్ పాల్, శ్రీ జైపాల్ రెడ్డి, శ్రీ అయ్యపురెడ్డి ఈ విషయంపై ప్రశ్నలు వేశారు.

మాతా శిశు సంరక్షణకు ప్రయోగాత్మక పథకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు. డిసెంబరు 28—తల్లి బిడ్డల ఆరోగ్య రక్షణ పరిధిలో సమగ్రమైన ఆయాలను ఏర్పాటుచేసి వారి జీవన పరిరక్షణకు కుటుంబనియంత్రణ ప్రచారానికి ఒక ప్రయోగాత్మక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 770 బ్లాకులలో అమలు చేస్తున్నదని, ఈ పథకాన్ని వచ్చే ఫంపత్సరంలో దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేసే ప్రణాళికను కేంద్రం రూపొందిస్తున్నదని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సహాయ మంత్రి శ్రీ జగదంబీప్రసాద్ యాదవ్ ప్రకటించారు.

నిన్న రాత్రి తొమ్మిది గంటలకు ఇక్కడ శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జిల్లా జనతాపార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు

ఈ ప్రయోగాత్మక పథకాన్ని ప్రారంభదశలో ఆసామాన్యగా చూసిన ఢాక్టరు ఇవ్వడం వలన ప్రత్యేకించి గ్రామ ప్రాంతాలకుపోయి పనిచేయాలని తహతహలాడుతున్నారని, ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు అనే నినాదాన్ని ఆచరిస్తే, బలవంతంగా ప్రజలపై కుటుంబ నియంత్రణను రుద్దడం కాకుండా వారికి వద్దనిచెప్పి అధిక జనభారానికి ఘుండెకు వచ్చినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపయోగించుకోలేదని, ఆయన ఆరోపించారు. కేంద్రం అవసరమైతే అవసరపు పిలుపుల సమకూర్చడానికి సిద్ధంగా వున్నదని ఆయన అన్నారు.

సమావేశానికి రాష్ట్ర జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ బి. గోవిందరావు అధ్యక్షత వహించారు.

కార్యనిర్వాహక సంఘ సభ్యులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ కాంగ్రెసు వారు తమ పక్షంవారికే సహాయం అందజేస్తూ, అవినీతి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.

తొలుత శ్రీయుతులు రామాచార్యులు, ఓటురామి రెడ్డి, ఎం. పాపిరెడ్డి, టి. శివరామకృష్ణారెడ్డి, బి. ప్రభాకర్, పేరిరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

నాసిక వాణిజ్యమండలి, కిరణా, టిబిలీ మర్చంట్స్ అసోసియేషన్, తంతి, తపాలా ఉద్యోగుల సంఘం, జనతా యువ మోర్చా యాదవ యువజన సంఘం ప్రతినిధులు కేంద్ర మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు.

తొలుత శ్రీ కె. వెంకటేశ్వర్లు మంత్రిని పరిచయం చేశారు.

ఉపయం శ్రీ జగదంబీ ప్రసాద్ యాదవ్ ప్రభృతులు చిన్న గొల్లపాలెం, వెలటూరు, తక్కెళ్లపాలెం, చీరాల, పేరాల, పల్లా పల్లూరు గ్రామాలలో పర్యటించారు.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఇంటిలో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర సహాయమంత్రి శ్రీ యాదవ్ మాట్లాడుతూ తుపాన్ బాధిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు సంతృప్తికరంగా, అమలు జరగలేదని, ఈ తుపానువల్ల దెబ్బతిన్న అన్ని తరగతుల రైతులకు సహాయం అందజేయవలసిన ఆవశ్యకత కలదని ఆయన అన్నారు.

జనతా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధితో పాటు ఆరోగ్యాభివృద్ధికి కూడా కృషిచేస్తుందని ఆయన అన్నారు.

జనతా పార్టీలో ఎవరు చేరినా అభ్యంతరం లేదని శ్రీ ప్రసాద్ చెప్పాడు. కాంగ్రెసు పార్టీలో విభేదాల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "వేచి చూడాలి" అని మంత్రి బదులు చెప్పారు.

న్యాయ పంచాయితీల స్థాపన
వాయిదా : కౌన్సిల్‌లో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28 — న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను వాయిదావేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్టు పంచాయితీరాజ్ శాఖ మంత్రి నిన్న శాసనమండలిలో ప్రకటించారు

శ్రీ ఎం. కె మాణిక్యారావు వేసిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పై విషయాన్ని చెప్పారు

ఈ పథకం అమలుకు సంవత్సరానికి ఏడెనిమిది కోట్ల రూపాయలు అవుతుకాగలదని, కేంద్రాన్ని ఆర్థిక సహాయం కోరగా, కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదని మంత్రి చెప్పారు.

చిన్న పన్నులకు సేల్స్ టాక్స్ చెల్లింపుతో స్లాబ్ పద్ధతిని ప్రవేశపెట్టే ప్రతిపాదన లేదని శ్రీ కె రోశయ్య వేసిన ఒక ప్రశ్నకు సమాధానంగా వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీ మాణిక్‌రావు సమాధానంగా చెప్పారు.

సంవత్సరానికి 40 వేల రూపాయల మొత్తం వ్యాపారం జరగని వారికుండు వారిని లెక్కకుండా ఖాతా పుస్తకాలు మాడకుండా పన్నులు వసూలించిన దిబర్నమ అంగీకరించేలా సేల్స్‌టాక్స్ నిబంధనలను సవరించినట్టు మంత్రి చెప్పారు.

సేల్స్‌టాక్స్‌కు బదులుగా ఎక్సైజ్ డ్యూటీని ప్రవేశపెడితే ఆలోచన ఏదీ రాష్ట్ర ప్రభుత్వానికి లేదని శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి వేసిన ఉప ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

విజయవాడ ధర్మల్ స్టేషన్‌కు 103 లక్షల నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28— విజయవాడలో నిర్మాణంలో వున్న థర్మల్ పవర్ స్టేషన్‌కు ఇటీవల సంభవించిన తుపాను వల్ల 103 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్టు మంత్రి శ్రీ జి. రాజారామ్ నిన్న శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. అయితే ముఖ్యమైన విభాగాలకు దెబ్బతగలనందున పనికి ఆటంకం వాటిల్లలేదని ఆయన చెప్పారు

సూపర్ థర్మల్ స్టేషన్ విషయమై ఇటీవల థర్మల్ పవర్ డైరెక్టర్ కేంద్రం నుంచి వచ్చి, పంచ్రతినిధులు జరిపారని స్థలపరిశీలన, నీటి సౌకర్యం మొదలున్నవని మంత్రి శ్రీ రాజారామ్ శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు, ఈ విషయమై ముఖ్యమంత్రి కేంద్రంతో సంప్రతింపులు జరుపుతారని కూడా ఆయన చెప్పారు

సమ్మెల్లో పాలొనవద్దని బ్యాంకు ఉద్యోగులకు డాక్టర్ స్వామి విజ్ఞప్తి

న్యూఢిల్లి, డిసెంబర్ 28— అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు వాదారంగా ఈ నెల 29 30 తేదీలలో బ్యాంకింగ్ పరిశ్రమలో తలపెట్టిన సమ్మెలో పాల్గొన వద్దని బ్యాంకు ఉద్యోగులకు పార్లమెంట్ సభ్యుడు, బ్యాంకుల జాతీయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వానికి చిక్కులు కల్పించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన చర్య ఇది అని డాక్టరు స్వామి ఇక్కడ ఒక ప్రకటనలో విమర్శించారు

బ్యాంకు ఉద్యోగుల విజ్ఞప్తులకు మద్దతునిస్తూ, సమస్యల పరిష్కారానికి బ్యాంకుల జాతీయ సంస్థతన కృషిని కొనసాగిస్తున్నదని డాక్టర్ స్వామి పేర్కొన్నారు

అసెంబ్లీలో గవర్నరు, ముఖ్యమంత్రి వద్దకు చీరాల తాలూకా ప్రత్తి రైతుల యాత్ర

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28—ప్రకాశం జిల్లా చీరాల తాలూకా ప్రత్తి రైతులు 500 మంది ఎనిమిది బస్సులలో హైదరాబాదు వచ్చి మొన్న గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీని, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ దేవమోలు వెంకటరావును కలిసి ఇటీవల తుపానువల్ల నష్టపోయిన రైతులదివగతను వారికి వివరించారు. ప్రత్తి రైతులు ఎకరానికి 600 రూపాయలు నష్టపోగా ఇవ్వాలని రైతాంగం కోరారు.

ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానికి నష్టపరిహారం చెల్లించడానికి ప్రయత్నిస్తామని గవర్నరు, ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

రైతుల కోర్కె మేరకు నాగార్జున సాగర్ 11వ బ్లాక్‌లోని కాలువలకు నీరు వదిలేందుకు ఈ రోజే ఉత్తరువు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు

శాసనసభ్యులు శ్రీయుతులు యడ్లపాటి వెంకటరావు, కందుకూరి వీరాయణరావు, చీరాల వ్యవసాయాభివృద్ధి బ్యాంకు చైర్మన్ శ్రీ తోటూరి శ్రీరామమూర్తి, కొలాకారి శ్రీ గొట్టిపాటి రామణయ్య, పరుచూరు పంచాయతీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ దొప్పలపూడి సూర్యనారాయణ, ప్రకాశం జిల్లా యువజన నాయకులు శ్రీ కిరణం బాలకృష్ణమూర్తి, ప్రముఖ న్యాయవాది, రైతు నాయకులు శ్రీ కె. ఆర్. కె రెడ్డి షేక్ మస్తాన్‌వలి మొదలైన వారు ప్రత్తి రైతుల యాత్రకు నాయకత్వం వహించారు

ప్రణాళికేతరంగా నిధుల మంజూరుకు అసెంబ్లీలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబరు 28 — తుపాను బాధితులకు ఇతోధికంగా సహాయం అందించడానికి వీలుగా కేంద్రాన్ని పెద్ద మొత్తంలో ప్రణాళికేతరంగా సహాయాన్ని కోరడంలో రాష్ట్ర జనతా పార్టీ పోరాడుతుందని శాసనసభలో జనతా పార్టీ ఉపనాయకుడు శ్రీ శ్రీరాములు నిన్న తెలియజేశారు

తుపాను ఉప్పెనపై రెండు రోజుల పాటు జరిగిన చర్చను శ్రీ శ్రీరాములు ముగిస్తూ తుపాను, ఉప్పెన నష్టాలను ఎదుర్కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని విమర్శించారు వ్యక్తిహత్యా ఆలోచించిన అధికారుల మాటలువిని ముఖ్యమంత్రి పెడత్రోవపట్టారని, విపత్తును గురించి ముందుగానే పసిగట్టి హెచ్చరికలు చేసినప్పటికి అటు అధికారులలోని నాయకులు గాని అధికారులు కాని ఎటువంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన వ్యాఖ్యానించారు

18వ తేదిన ఉప్పెన వంటివి వస్తే కృష్ణా జిల్లా కలెక్టరు 22వ తేదీ విజయవాడనుంచి బందరు వెళ్ళినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయని, ముందు హెచ్చరికలు తెలిసినవుడు కలెక్టరు బందరులో వుండకుండా విజయవాడలో వుండడమేమిటని ఆయన ప్రశ్నించారు

1971లో సంభవించిన తుపాను విపత్తు సహాయ సంఘం చేసిన 40 సిఫార్సులలో ప్రభుత్వం ఒక్క దానిని కూడా అమలులో పెట్టలేదని, ఆ సిఫార్సులపై చర్యలు గైకొని వుంటే ఇంత నష్టం కలిగేదికాదని ఆయన అన్నారు. కోలుకోలేని దుడుకుదెబ్బ తిన్న రైతులకు నిర్మాణాత్మకమైన సహాయ చర్యలు ప్రభుత్వం గైకొనాలని దీర్ఘకాలికి వాయిదాలపై ఎకరానికి కనీసం వెయ్యి రూపాయల ముడి డబ్బును ఇవ్వాలని ఆయన సూచించారు.

శాశ్వతమైన, దిట్టమైన భవంతులు నిర్మించాలని, తుపాను రక్షణ కేంద్రాలను వెలకొల్పాలని, తరచుగా తుపానులు గురియయ్యే ప్రదేశాలలో వైర్లెస్ పెట్టను నెలకొల్పాలని సూచించారు

గ్రామ, తాలూకా స్థాయిలో కమిటీలను వేసి సహాయ చర్యలను అమలుజరిపాలని ఆయన కోరారు

శ్రీ వంకా సత్యనారాయణ (సిపిఐ) ప్రసంగిస్తూ తుపాను బాధితులకు శాసన సభ్యులందరూ ఒకనెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని కోరారు

శ్రీయుతులు వై. వెంకటరావు (కాం), పి. లక్ష్మణరావు, కె. వి. సత్యనారాయణ రాజు, ఎం. నారాయణరెడ్డి పి. శ్రీరామమూర్తి, శ్రీ పాలవెల్లి (కాం), పి. జవాహర్‌రెడ్డి (జనతా) శ్రీమతి టి ఇ ఎస్. ఆనందబాయి, డి ఇందిరి(జనత), శ్రీ పిలావుద్దీన్ ఓవైసి (మజ్లిస్) చర్చలో పాల్గొన్నారు

ముఖ్యమంత్రి పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28—రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 31వ తేదిన ఇక్కడ నుంచి బయలుదేరి మహబూబాబాద్ తాలూకాలో పర్యటించి పాలకుర్తి పట్టణం వెళతారు. ఉపయం పది గంటలకు అక్కడ స్టేట్ బ్యాంకు బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేస్తారు 11-00 గంటలకు పెద్దాపురంలో పాలేరు నదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు మధ్యాహ్నం 12-00 గంటలకు తొర్రూరులో గ్రామ పంచాయితీ భవనానికి, ఆర్. టి. సి బస్సు స్టాండుకు శంకుస్థాపన చేస్తారు. బహిరంగసభలో ప్రసంగిస్తారు.

మధ్యాహ్నం 1-15 గంటలకు ఉద్దేకొత్తపల్లిలో రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేస్తారు. అధునిక జియ్యపు మిల్లుకు ప్రారంభోత్సవం చేస్తారు.

సాయంత్రం 3-15 గంటలకు కొడకండ్లలో షెడ్యూలు కులాల హాస్టల్ భవనానికి, ఆర్ టి సి బస్సుస్టాండుకు శంకుస్థాపన చేస్తారు. రైతు సేవాసమితి మంజూరు చేసిన ఋణాలను పంపిణీ చేస్తారు. బహిరంగసభలో ప్రసంగిస్తారు. అక్కడ రాత్రి రాజధానికి తిరిగివస్తారు.

ఎ. ఐ. ఎన్. ఇ. ఎఫ్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లి, డిసెంబరు 28— జర్నలిస్టుల, నాన్-జర్నలిస్టుల వేజ్‌బోర్డుల నుంచి ఐ ఇ ఎన్ ఎస్, ఐ ఎల్ ఎన్.ఎ ప్రతినిధుల ఉపసంహరణ గురించి చర్చించడానికి ఆలిండియా న్యూస్ పేపర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కేంద్ర కార్యవర్గం సమావేశం 5, 6 తేదీలలో బొంబాయిలో జరుగుతుందని ఇక్కడ ప్రకటించారు.

వార్తా పత్రికల ఉద్యోగుల జాతీయ సంస్థల సమన్వయ సంఘం సమావేశం కూడా అదేరోజు సాయంత్రం బొంబాయిలో జరుగుతుంది

ఎస్. ఎం. శ్రీ నగ

కొండపల్లివద్ద 20 కోట్లతో హెవీ ఇంజనీరింగ్ ప్రాజెక్టు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28 — కృష్ణా జిల్లా కొండపల్లి శివార్లలో 20 కోట్ల రూపాయల పెట్టుబడితో హెవీ ఇంజనీరింగ్ పరిశ్రమను నెలకొల్పాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనమండలిలో తెలియజేశారు. దీనిలో పెయింటింగుకి శిక్షణ ఇస్తుంది.

సర్వశ్రీ ఎ. వెంగళ్రెడ్డి, కె. కోదండేశ్వరరావు, కె. రోశయ్య, వై. వి. కృష్ణారావు, సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రధాన ప్రశ్నపై అనుబంధ ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ, పరిశ్రమకు మొదటి దశలో పెట్టుబడి 12 కోట్ల రూపాయల వరకు వుంటుందని తెలిపారు.

పరిశ్రమకు అనుమతి, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే నుంచి స్వీకరించడం కోసం తీసుకోవలసిన చర్యల గురించి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ 1977 ప్రిబ్రవరిలో కేంద్రానికి దరఖాస్తు చేసిందని కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు.

శ్రీ కె. రోశయ్య అనుబంధ ప్రశ్నకు శ్రీ వెంగళరావు జవాబిస్తూ, ఈ పరిశ్రమను విజయవాడ - ఏలూరు రోడ్లో కొండపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఆవల నెలకొల్పడం జరగుతుందని చెప్పారు.

శ్రీ పి. రామబ్రహ్మంపక్షానికి ఆయన సమాధానమిస్తూ, కమ్మం జ్యోతి కళాశాల ప్రిన్సిపాల్‌కు కత్తిపోట్లు తగిలిన మాట వాస్తవమేనని, అయితే పోలీసులు తమ ప్రయత్నాలో వేరెవరి అచూకీ తియలేక పోయారని తెలిపారు. క్రమ శిక్షణను పాటించే అటువంటి ప్రిన్సిపాల్, అధ్యాపకులకు రక్షణ కలగజేయాలన్న శ్రీ రామబ్రహ్మం మాటపైనే ముఖ్యమంత్రి ఏకీభవించారు.

కడప జిల్లాలోని పిడిపై గుండ్లపల్లి విద్యుత్ కేంద్రానికి సంబంధించి రెండు కోట్లుగా పెండింగులో వున్న ఒక ప్రతిపాదనకు సంబంధించిన అవక్తికరమైన విషయం ఒకటి నేడు శాసనమండలిలో వెలుగులోకి వచ్చింది.

శ్రీ ఎ. వెంగల్ రెడ్డి ప్రశ్నకు పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చవిమోలు వెంకటరావు జవాబిస్తూ, ఆ ప్రతిపాదన 20 సంవత్సరాలుగా అపరిష్కృతంగా వుందని చెప్పారు.

ఈ సమస్యపై శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, శ్రీ వెంగళ్రెడ్డి తదితరులు ప్రశ్నలవర్షం కురిపించారు. ఒక దశలో ముఖ్యమంత్రి జోక్యంచేసుకుని ఆ గ్రిడ్డిని

మాచర్ల సమీపాన లారీ బోల్తా: ఇరువురి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మాచర్ల, డిసెంబర్ 28 — హైదరాబాద్ నుంచి మాచర్లకు వెడుతున్న లారీ గుంటూరు జిల్లా మాచర్లకు పదహారు మైళ్ల దూరంలో కొట్టి బోల్తాపడగా షేక్ బలిఅనే గుంటూరుకు చెందిన యువకుడు అక్కడికక్కడే మరణించాడు. లారీ డ్రైవరు పయ్యాడ్ పంచుద్దీన్‌ను ప్రమాద పరిస్థితిలో హిల్ కాలనీ కె. ఎన్. ఆస్పిటల్‌లో చేర్చగా అతను అక్కడ మరణించాడు. మరి ముగ్గురికి ప్రమాదకరమైన దెబ్బలు తగలగా వీరిని హిల్ కాలనీ ఆస్పత్రిలో చేర్చారు. మాచర్ల పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ భూపాల్ సింగ్ ప్రమాదస్థితికి వెళ్ళి తగిన చర్యలు తీసుకున్నారు.

నాలుగు రోజుల జీతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, డిసెంబరు 28 — రాజోలులోని వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు ఉద్యోగులు తమ పెన్న బాధితుల పునరావాస సౌకర్యార్థం తమ జీతాలు రోజుల జీతం 1,116 రూపాయలను ముఖ్యమంత్రినిధికి పంపారు.

శ్రీ త్రిపాఠీతో శ్రీ నాయక్ ప్రభృతుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 28 — కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరిగిన వెంటనే శ్రీయుతులు వి. వి. నాయక్, వీర్ధ్వజ్‌సింగ్ మొదలు గాగల సమైక్యతా వాదులు తాజా పరిణామాలపై చర్చలు జరిపారు.

శ్రీయుతులు వి. ఆర్. దానియేలు, వి. సుబ్రహ్మణ్యం, శంకరదయాళ్ శర్మ, కె. వి. థంత్. ఈ చర్చలలో పాల్గొన్నారు. వీరందరూ కార్యవర్గ సభ్యులే. తదుపరి వారంతా కలసి శ్రీ కమలాపతి త్రిపాఠి ఇంటికి వెళ్ళారు. శ్రీ త్రిపాఠీ విన్న కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ప్రధాని ప్రయాణానికి అంతరాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 28 — పాలం విమానాశ్రయంలో దట్టంగా పొగమంచు వ్యాపించడంతో నేటి ఉదయం ఇక్కడకు తిరిగి రావలసివున్న ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ రాలేక పోయారు.

శ్రీ దేశాయ్ ప్రయాణిస్తున్న వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానాన్ని ఆగ్రాకు మళ్ళించారు.

శంకర్స్ అంతర్జాతీయ బాలల చిత్రకళ పోటీలో విజేతలకు శ్రీ దేశాయ్ నేటి ఉదయం ఇక్కడ 11 గంటలకు బహుమతి ప్రదానం చేయవలసి వున్నది.

ఢిల్లీ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 28-ఢిల్లీ విమానాశ్రయంలో నేటి ఉదయం 11.45గంటల వరకు వెలుతురు సరిగా లేనందువల్ల వివిధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఇండియన్ ఎయిర్‌లైన్స్, లుఫ్తాన్సా, ఏరోఫ్లోట్‌కు చెందిన విమానాల రాకపోకలకు నేడు అంతరాయం ఏర్పడినట్టు అధికార వర్గాల వారు చెప్పారు.

కట్టూరు చెక్‌పోస్టుపై దుండగుల దాడి

హైదరాబాదు, డిసెంబరు 8 — కొంత మంది గుర్తుతెలియని దుండగులు కత్తులు, గొడ్డళ్ళతో జహీరాబాద్ తాలూకా కిటూరు గ్రామం వద్దగల చెక్‌పోస్టుపై దాడిచేసి అక్కడ పిబ్బందిని బెదిరించి 550 రూపాయల నగదు, 600 రూపాయల విలువకలిగిన వస్తువులను తీసుకొని పారిపోయారు. దొంగలను నివారించడానికి పిబ్బందిప్రయత్నించగా కత్తులు, గొడ్డళ్ళతూ బెదిరించారు.

కొత్తగూడెంలో సబ్ కోర్టు ఏర్పాటుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, డిసెంబరు 28 — కొత్తగూడెంలో సబ్‌కోర్టును, అదనపు మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేయవలసిందిగా హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఖమ్మం జిల్లా పెషన్స్ జడ్జి శ్రీ ఐ. పాండురంగారావు విజ్ఞప్తి చేశారు.

ఏళ్ళనీ కోర్టులలో పెక్కు కేసులు అపరిష్కృతంగా వున్నాయని, కొత్తగూడెం మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో ఎనిమిది ఎక్కువగా వుండవన్నదని ఆయన అన్నారు. మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు సింగరేణి బొగ్గుగనుల కంపెనీ సమకూర్చిన నూతన భవనంలోకి మొన్ననే మారిన సందర్భంగా ఆయన ప్రసంగించారు.

కొత్తగూడెం మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ ఎన్. రాజన్న స్వాగతం చెప్పారు.

సింగరేణి బొగ్గుగనుల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. రామన్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని మున్సిఫ్ మేజిస్ట్రేట్లందరూ ఈ కార్యక్రమానికి హాజరయినారు.

ఆంధ్రప్రదేశ్ తుపాను బాధితుల నిధికి లార్సన్ టూబ్రో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. ఆర్. రామకృష్ణన్ లక్ష రూపాయల విరాళాన్ని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు అందజేస్తున్నప్పటి చిత్రం

ఎల్కూరుకు విద్యుచ్ఛక్తి, నీరు

ముఖ్యమంత్రి నిధికి నెల్లూరు జిల్లా నుంచి 2.23 లక్షలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, డిసెంబరు 28-ముఖ్యమంత్రి తుపాను బాధితుల సహాయ నిధికి గాను నెల్లూరు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలనుంచి 2 23,598రూపాయలు ఈనెల 28 వ తేదివరకు విరాళంగా అందినట్టు విన్న ఇక్కడ కలెక్టరు కార్యాలయం నుంచి వెలువడిన ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, స్థానిక సంస్థల సిబ్బంది 1 93,378-99 రూపాయలను, ప్రజలనుంచి 30,219-01 రూపాయలు విరాళంగా అందాయి ఈ మొత్తాన్ని గత 25వ తేదిన ముఖ్యమంత్రి నిధికి పంపడం జరిగింది.

నెల్లూరు జిల్లాలో 7వ తరగతి కామన్ పరీక్షలు

ఇచ్చే మార్చి-ఏప్రిల్ నెలలో జరిగే ఎస్. ఎస్. సి పబ్లిక్ పరీక్షల రోజులలోనే ఏడవ తరగతి కామన్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5-00 గంటలవరకు పరీక్షలు జరుగుతాయి.

రెగ్యులర్ అభ్యర్థులు అయిదు రూపాయలు, ప్రైవేటు అభ్యర్థులు పది రూపాయల పరీక్ష రుసుమును జనవరి 18 వ తేది లోపల చెల్లించాలి. ఇతర వివరాలకు పాఠశాలల డిప్యూటి ఇన్‌స్పెక్టర్ నుంచి తెలుసుకోవచ్చునని నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఎక్సైజు శాఖ దాడులు

పొదిలిలోని పమిపలలో ఈ నెల ఎనిమిదవ తేదిన ఎక్సైజు శాఖ అసిస్టెంట్ కమిషనర్ దాడి జరిపి 12 760 రూపాయల విలువ కలిగిన దొంగసారాయి తయారు చేసే 12,480 లీటరు కడుగును ధ్వంసం చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ చట్టంకింద ఒక కేసును నమోదు చేశారు. అరెస్టులు జరగలేదు.

తుపాను బాధితుల నిధికి విరాళాలు

వాయుడుపేటకు చెందిన శ్రీ రి. వి. శ్రీరాములు తుపాను బాధితుల సహాయార్థం 1515 రూపాయల నగదు, కొన్ని దుస్తులు, దుప్పట్లను సేకరించి, విజయవాడలోని సహాయక కేంద్రానికి పంపించారు.

నెల్లూరు సింహపురి వాణిజ్యమండలి సభ్యులు 1 866 రూపాయల విరాళాలను సేకరించి తుపాను బాధితులనిధికి పంపారు.

ఆత్మకూరు సిండికేట్ రైతుసేవా సహకార సంఘం ప్రథమ వార్షికోత్సవం ఇటీవల సంఘకార్యాలయంలో జరిగింది. సంఘ కార్యకలాపాలను వివరించిన మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. గోపినాథరావు దత్తత చేసుకొన్న తొమ్మిదిగ్రామాలలో 594మంది రైతులకు 19-54 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చేసినట్టు చెప్పారు.

ప్రతిజిల్లాలో ఇటువంటి సంఘాల అవసరం చేశారు.

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబ్‌నగర్, డిసెంబరు 28 — ఇటీవల గద్వాల తాలూకా ఎల్కూరు పరిధిలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక, సాంఘిక న్యాయసాధనకు ప్రస్తుతంఅమలు చేస్తున్న భూసంస్కరణలు శాంతియుతమైన విప్లవంగా పేర్కొన్నారు.

రెండున్నర లక్షల ఎకరాల మిగులు భూమి లభించినదని, పదిలక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసికొనవలసి వున్నదని ఆయన తెలిపారు.

పరిశుభ్ర జిల్లా కలెక్టరు శ్రీ టి. గోపాలరావు అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు శ్రీ పాగా పుల్లారెడ్డి ఉపన్యసిస్తూ గద్వాల తాలూకాలోని 98 గ్రామాలలో 75 గ్రామాలు విద్యుదీకరణ కావడం, 15 గ్రామాలు ఆ సౌకర్యాన్ని త్వరలోనే పొందనుండడం ముదావహమని అన్నారు.

అంతకుముందు లక్ష 26 వేల రూపాయల వ్యయంతో పూర్తి చేసిన విద్యుద్శక్తి పథకానికి 35 వేల అప్పుతో నిర్మించిన చిన్న తరహా నీటి పథకం పథకానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

జమ్మిచేడు గ్రామంలో ఆయన విద్యుదీకరణకు ప్రారంభోత్సవం చేశారు. రైతు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. రాఘవేంద్రరావు తొలత స్వాగతం పలికారు.

విజయపురిలో దొంగతనాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, డిసెంబర్ 28- నాగార్జున సాగర్ కైలాస్ నివాసులు, బి. హెచ్. ఇ. ఎల్, కంపెనీ ఎకౌంటెంట్ శ్రీ జ్ఞానేశ్వర్, చిన్నవ్యాపారి శ్రీమతి పావమ్మ, ఉపాధ్యాయిని భువనేశ్వర్ ఇండ్లలో వారుచేని సమయంలో ఉదయం పదినుంచి రాత్రి 12 గంటలలోగల ఇటీవల దొంగలుపడి మూడు వేల రూపాయల విలువగల రేడియోలు, బంగారం మొదలయిన వస్తువులను దొంగిలించుకుపోయారు.

ఈ మూడు ఇండ్లలోను వెనుక తలుపులు తెరచి దొంగలు లోనికి ప్రవేశించారు.

స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ పయ్యాడ్ దర్యాప్తుచేసి పేముబహనుమంతు లక్ష్మణ్, వెంకటేశ్వర్లు అనే ముగ్గురు యువకులను అరెస్టుచేసి, సామాగ్రిని, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఉత్తమ పంచాయతి

వేములవాడ, డిసెంబరు 28 — కరీంనగర్ జిల్లా సిరిసిల్ల మండలంలో 1976-77వ ఉత్తమ పంచాయతీగా మద్దికుంట ఎన్నికయినట్టు సిరిసిల్ల మండల పరిషత్ అధికారి శ్రీ కనకయ్య ఆర్య వెల్లడించారు. మద్దికుంట సర్పంచ్ శ్రీ పాపారావు పంచాయతికి చేసిన సేవలను ఆయన వివరించారు.

శక్తతను గురించి నెల్లూరు రీజియనల్ కోవరేటివ్ ఆఫీసర్ తదితరులు వివరించారు. సమితి మాజీ అధ్యక్షులు శ్రీ వి. కృష్ణారెడ్డి కూడా ప్రసంగించారు.

సిండికేట్ బ్యాంకు మేనేజర్ శ్రీ వై. ఎల్. నారాయణరావు వందన సమర్పణం చేశారు.

పల్లెలు-బస్తీలు

శిక్షణ శిబిరం

నల్గొండ, డిసెంబరు 28 — ఇటీవల నల్గొండ జిల్లా మిర్యాలగూడెం తాలూకా చెరువుపల్లిలో 45 మంది యువ రైతులకు స్వయపాయం, పశు పోషణలో మూడు రోజుల శిక్షణ శిబిరానికి సూర్యాపేట వ్యవసాయ శిక్షణ కేంద్రం డిప్యూటి డైరెక్టరు శ్రీ ఎం. వి. ఎస్. సూర్యనారాయణమూర్తి ప్రారంభోత్సవంచేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ బి. రామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. దామోదరరెడ్డి తదితరులు ప్రసంగించారు.

ఉద్యోగుల సహాయం

పిఠాపురం, డిసెంబరు 28 — స్థానిక పెట్రోల్ ఎక్స్ఛేంజి సిబ్బంది తుపాను బాధితుల సహాయార్థం ఒకరోజు వేతనంలో పాలు అదనంగా 248 రూపాయలు సమాకూరేలా తుపాను బాధితుల నిధికి పంపినట్టు యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ టి. ఎస్. ప్రకాశరావు తెలియచేశారు.

చిత్రాల ఆవిష్కరణ

గిద్దలూరు, డిసెంబరు 28— స్థానిక రిక్రియేషన్ క్లబ్‌లో కీర్తిశేషులు శ్రీదప్పిలి పాండురంగారెడ్డి చిత్రాలను శ్రీఆయ్యరెడ్డి, శ్రీ శివారెడ్డి బహూకరించగా, డి. ఎస్. పి శ్రీ కె. శ్రీరాములు, రిటైర్డు డి. ఎస్. పి శ్రీ పి. పుల్లారెడ్డి ఆవిష్కరించారు. సభకు డాక్టరు ఎస్. గోపాలశర్మ అధ్యక్షత వహించారు. శ్రీ ముత్తుముల భాస్కరరెడ్డి, కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి, శ్రీయుతులు చప్పిడి వెంగయ్య, టి. నారాయణరెడ్డి, ఎన్. పదాలయ్య, ఆర్. ఎస్. మాట్లాడారు.

కాలధర్మం

జగ్గయ్యపేట, డిసెంబరు 28-"జయంతిపురం రాజా" శ్రీ వానిరెడ్డి దుర్గా సదాశివేశ్వర ప్రసాద్ బాల్య శ్రీమతి పద్మావతమ్మ (72) ఇటీవల కాలధర్మం చెందారు. ఆమెకు భర్త, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

విశాఖజిల్లా జనతా పార్టీలో విభేదాల పరిష్కారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, డిసెంబరు 28 — రాష్ట్రంలో జనతా పార్టీ జిల్లా కమిటీల ఏర్పాటువిషయంలో ఏర్పడిన విభేదాలకారణంగా గత నెలలో జిల్లా జనతా పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామాచేసిన శ్రీ ఎన్. ఎస్. ఎస్. రెడ్డి పిన్న తమ రాజీనామాను ఉపసంహరించుకుని అధ్యక్ష పదవిని చేపట్టారు.

రాష్ట్ర జనతా పార్టీ నాయకులు, జాతీయ నాయకులైన సర్వశ్రీ చంద్రశేఖర్, నానాజీ దేశముఖ్, రామకృష్ణహెగ్డే తదితర ప్రముఖులలో ఢిల్లీలో జరిపిన చర్చల ఫలితంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఢిల్లీలో చర్చలతర్వాత మాజీ పదవీధారులంతా తమ రాజీనామాలు ఉపసంహరించుకుని తమ తమ సానాలు స్వీకరించాలని తీర్మానించుకున్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు తెన్నేటి విశ్వనాథం రాజీనామా ఉపసంహరించుకోవలసిందిగా శ్రీ రెడ్డికి సలహా ఇచ్చారు. ఈ మేరకు శ్రీ విశ్వనాథం పిన్న సాయంత్రం శ్రీ రెడ్డికి ఒక లేఖ వ్రాశారు.

ఆ లేఖ అందగానే జిల్లా అధ్యక్షపదవిని తిరిగిచేపట్టాలని శ్రీ రెడ్డి నిర్ణయించుకున్నారు. అలాగే జిల్లా కార్యవర్గం నుంచి రాజీనామా చేసిన వారందరు తమ రాజీనామాలు ఉపసంహరించుకుని, పూర్వపు స్థానాలు స్వీకరించాలని సమావేశాలు విజ్ఞప్తి చేశారు.

జనతాపార్టీ కార్యకర్తలందరూ పార్టీని పటిష్టపరచడంకోసం సమైక్యంగా కృషి చేయాలనికూడా శ్రీ రెడ్డి విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర జనతాపార్టీ కార్యదర్శి శ్రీ బి. సత్యనారాయణరెడ్డి విశాఖ జిల్లా జనతా పార్టీ తాత్కాలిక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న శ్రీ ఎన్. కైడేశ్వర్లికి లేఖ వ్రాస్తూ, అధ్యక్ష పదవిబాధ్యతలు శ్రీరెడ్డికి అప్పగించవలసిందిగా కోరారు. ఈ లేఖ అప్పటివి శ్రీ రెడ్డి పిన్న పత్రికలవారికి విడుదల చేశారు.

విశాఖజిల్లా జనతాపార్టీ జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి చెరొకరుగా కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలకు ఒక్కొక్కరి ప్రెసిడెంట్, సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్లు, అలుగు గురు కార్యవర్గులు, ఒక కోశాధికారి వుంటారు.

ఈ విధంగా ఇప్పటికి మూడు కమిటీలు ఏర్పడినాయి. వాటికి సిరిపురపు తిన్నెటి శంకర నారాయణ, కె. ఎస్. సూరి, కె. వి. రెడ్డి గుల సూర్యనారాయణ అధ్యక్షులు. ప్రతి కమిటీలోను 40 మంది సభ్యులుంటారు.

రాపరెను

ఆంధ్రజ్యోతి దినపత్రిక, కార్టూన్లు, జ్యోతిచిత్రాలను వారి స్వంత బొమ్మలపై చిత్రీకరించుటకు ఈ క్రింది కేంద్రములనుండి న్యూను వెంకట్లు కాగలరు.

ప్రాంతం	జిల్లా
పెద్దాపురి	విశాఖపట్నం
పెదకూరపాడు	గుంటూరు
ఏడ	విజయవాడ
అదిలాబాద్	అదిలాబాద్
ఖమ్మం	ఖమ్మం

సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రజ్యోతి" విజయవాడ-10

అత్యధిక దిగుబడులకు

ఫ్యాక్ట్ కాంప్లెక్స్ 28:28

అమ్మోనియం సల్ ఫేట్‌యొక్క ఉత్పాదకులనుండి

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావంకూర్ లిమిటెడ్

ఏరియా ఆఫీసు : 11-5-460/1, రెడ్‌హిల్స్
హైదరాబాదు-500 004

ఏ పంటకైనా ఏ మట్టికైన అనుగుణమైన పలురకముల ఎరువులు

ASP-FACT-773

1164/Advt 77

అంచెలంచెలుగా తింగి నిర్మిద్దాం

తుపానురూపంలో ప్రకృతి విలయతాండవంచేసి వదలిపోయిన అపారజన నష్టం, ఆస్తుల నాశనం వర్ణనాతీతమైనది. శనివారం కాళరాత్రి కలిగించిన వీభత్సం హృదయ విదారకమైనది. దౌర్భాగ్యులైన తుపాను బాధితులకు సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం బహుముఖమైన, బృహత్తరమైన సహాయక కార్యక్రమాన్ని చేపట్టి నిర్విరామంగా అమలుచేస్తున్నది.

సత్వర సహాయక చర్యలు :-

కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాలలో 149 సహాయక శిబిరాలను ప్రారంభించి 3 లక్షల మంది నిరాశ్రయులకు తాత్కాలిక వసతి కల్పించారు. ప్రాణాలు పోగొట్టుకున్నవారి సమీప బంధువులకు తలా ఒక్కింటికి రు. 1,000లు చొప్పున మంజూరు చేశారు. తుపాను తాకిడికి గురైన ప్రతి కుటుంబానికి వంటపాత్రల కొరకు రు. 50లు చొప్పున యిస్తున్నారు. దీనికి తోడు తుపాను బాధితులకు ఆహారాన్ని, వస్త్రాలను, గృహనిర్మాణ వస్తువులను, నీటి సరఫరాను, రోడ్డు సౌకర్యాలను, వైద్య సౌకర్యాలను మొదలైన వాటిని కూడా సమకూర్చడానికి శ్రద్ధ వహిస్తున్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలుకూడా తమకు చేతనైన సహాయం అందజేస్తున్నాయి.

ఆర్థిక సహాయక చర్యలు :-

రాష్ట్రప్రభుత్వం అందజేసిన వివిధరకాల ఆర్థికసహాయం ఈక్రిందివిధంగాఉన్నది

1. ప్రాణనష్టం :	మరణించిన ప్రతివ్యక్తి సమీప బంధువులకు	రు 1,000
2. గృహాలకు నష్టం :	ఇల్లుపోగొట్టుకున్న ప్రతి వ్యక్తికి	రు. 150
3. పాత్రల నష్టం :	ప్రతి కుటుంబానికి	రు. 50

వ్యవసాయదారులకు సహాయం :

భారతదేశపు ధాన్యాగారంగా పేరు పొందిన ఆంధ్రప్రదేశ్ నేడు కన్నీటిలో మునిగివుంది. తుపాను దెబ్బతగిలిన జిల్లాలలో విశాలమైన భూములలో పంటలు నాశనమయ్యాయి. రైతులకు భూమిశిస్తు మాఫీ, రెండవపంటకు అవసరమైన వస్తువుల సరఫరా, భూములను తిరిగి సేద్యయోగ్యం చేయడానికి అవసరమైన సహాయం సత్వరమే అందించవలసిన అవసరమున్నది. రాష్ట్ర ప్రభుత్వం తుపాను తాకిడికి ఎక్కువగా దెబ్బతిన్న కృష్ణాజిల్లాలోని దివి, గుడివాడ, కైకలూరు, బందరు తాలూకాలలో, గుంటూరు జిల్లాలోని రేపల్లె, బాపట్ల, తెనాలి, పొన్నూరు, మంగళగిరి తాలూకాలలోనూ, పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకు తాలూకాలోని రెండు పిర్కాలలోనూ, ప్రకాశం జిల్లా, చీరాల తాలూకా, అద్దంకి తాలూకాలోని కొన్ని భాగాలలోనూ రు. 6.50 కోట్ల మేరకు భూమిశిస్తుమాఫీ చేశారు. తుపాను దెబ్బతగిలిన ఇతర ప్రాంతాలలో మరొక్క రు. 4-1/2 కోట్ల మేరకు భూమిశిస్తు మాఫీచేశారు. ఈ విధంగా మొత్తం రు. 10.66 కోట్ల మేరకు భూమిశిస్తు మాఫీ చేయడం జరిగింది.

తుపానువల్ల నష్టపడిన చేనేత కార్మికులకు, మత్స్యకారులకు, గ్రామీణ చేనేత పనివారలకు వారి పునరావాసం నిమిత్తం పెద్దఎత్తున సహాయం అందజేస్తారు.

తుపాను బాధితులకు సహాయం, పునరావాసం,
రాష్ట్రం ఎదుర్కొంటున్న బృహత్తర సమస్యలు
ఈ సవాలును ఎదుర్కొందాం
అవసరమైన సహాయాన్ని అందజేద్దాం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధ శాఖ డైరెక్టరుచే ప్రచురితమ

మీ నెలసరి
వాయిదాను మీరు
చెల్లించారా ?

వెంటనే చెల్లించండి !!!

కృష్ణా – వెంకటేశ్వర – బాలాజీ మరియు తిరుపతి గ్రూపులకు చెందిన 1977 డిసెంబరు డ్రా 1977 డిసెంబరు 31 సా. గం 5-00 లకు నెల్లూరు వద్ద జరుపబడుతుంది.

తిరుపతి గ్రూపు మొదటి డ్రా హైదరాబాదు వద్ద 1977 డిసెంబరు 31 సా. గం. 5-00 లకు దిగువ ప్రదేశమందు జరుపబడుతుంది. "మూన్‌కా ఖజా సమాజ్" (గుజరాతివాడి), న్యూ తాజ్‌మహల్ హోటల్ వెనుక, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాదు మరియు ఈ ఉత్సవంలో రు. 1,00,000 బహుమతి మొత్తం కుమారి ఆర్. రేవతికి అందజేయబడుతుంది. (వెంకటేశ్వర గ్రూపు 10 వ డ్రాలో గెలుపొందబడినది).

త్వరపడండి — తిరుపతి గ్రూపులో నేడే చేరండి.
కొద్ది సభ్యత్వం మాత్రమే నమోదు కావలసి వున్నది :

ప్రజలు, సభ్యులు మరియు ఏజెంట్ల సౌకర్యార్థం గుజరాత్ సేవింగ్స్‌చే జారీచేయబడినది. ఇతర వివరములకు సంప్రతించండి :

గుజరాత్ సేవింగ్స్
* రీజినల్ ఆఫీసు :
5 1 751, కోఠి, తాజ్ హోటల్ ఎదుట,
బ్యాంక్ స్ట్రీట్.
హైదరాబాద్-1
ఫోను 53706
* కొట్వారి బిల్డింగ్
గాంధీనగర్, బీసెంట్ రోడ్డు
విజయవాడ-3
ఫోను నెం : 72152
హెచ్.ఒ. 518, కల్పాదేవి రోడ్డు, బొంబాయి-400 002.
ఫోను: 310605 - 310533
3 వ అంతస్తుఎయిర్ కండిషన్ చేయబడిన కార్యాలయం.
ఆంధ్రప్రదేశ్‌లో 29 శాఖలు
భారతదేశమంతటా శాఖలు గలవు

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక
చదవండి

హోబర్ట్ మ్యాచ్‌లో భారత జట్టు ఘోర పరాజయం

హోబర్ట్, డిసెంబర్ 28— భారత-టాస్మేనియా జట్లమధ్య ఇక్కడజరిగిన నాలుగురోజుల క్రికెట్ మ్యాచ్‌లో భారత జట్టు ఘోరపరాజయం పొందింది. నిన్న మూడవ రోజున ఆట ముగిసే సమయానికి భారత జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 95 పరుగులకే బౌటయింది. భారత జట్టు ఆస్ట్రేలియాలో జరుపుతున్న ఈ పర్యటనలో ఇంతవరకు ఏ మ్యాచ్‌లోను ఇన్ని తక్కువ పరుగులు చేయలేదు.

మొదటి ఇన్నింగ్స్‌లో 78 పరుగులు ఆధిక్యత సంపాదించిన టాస్మేనియా జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 101 పరుగులకు బౌటయింది కార్పనీ ఘూవి 49 పరుగులిచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడు.

భారత జట్టు రెండవ ఇన్నింగ్స్ పతనానికి ముఖ్యకారకుడు డెన్నిస్ బేకర్. అతను 40 పరుగులిచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడు. నిన్న నాలుగు గంటల ఆటలో 16 వికెట్లు పడిపోయాయి.

"మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్"

ఈ మ్యాచ్‌లో మీడియం పేసబౌలర్ డెన్నిస్ బేకర్‌కు "మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్" అవార్డు లభించింది

అంతర్‌రాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలు

వల్లభ విద్యానగర్, డిసెంబర్ 28— అంతర్‌రాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలు నిన్నటితో ఇక్కడ ముగిశాయి.

పురుషుల విభాగంలో తమిళనాడుకు టైటిల్ లభించింది. 5-4 పాయింట్లతో తమిళనాడు-ఢిల్లీపై విజయం సాధించింది.

ఖమ్మంలో టెన్నిస్ పోటీలు

ఖమ్మం, డిసెంబరు 28 -స్థానిక జూనియర్ క్లబ్ ఆధ్వర్యాన జిల్లా స్థాయి టెన్నిస్ పోటీలు ఇక్కడ జరిగాయి.

సింగిల్స్‌లో శ్రీ పి. సుబ్రహ్మణ్యం 6-0, 2-6 7-5 తేడాతో శ్రీ సుందర్ లాల్‌పై ఓడించారు.

డబుల్స్‌లో శ్రీ పి సుబ్రహ్మణ్యం, శ్రీ గోపి, 6-3, 7-6 తేడాతో శ్రీ విఠల్ శ్రీ శాతాబాయిలను ఓడించారు

కిరెక్టరు భార్య శ్రీమతి ఎస్ బెనర్జి విజేతలకు బహుమతులను ఇచ్చారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ పి రాజేంద్ర ప్రసాద్ వందన సమర్పణం చేశారు.

బసంత్‌నగర్‌లో వాలీబాల్ పోటీలు

హైదరాబాద్, డిసెం 28— కేస్రో రాం సిమెంటు కార్మాగారం ఆధ్వర్యంలో జనవరి 24, 25 26, తేదీలలో కరీంనగర్ జిల్లా బసంత్‌నగర్‌లో వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు జరగనున్నాయి. రాష్ట్రంలోని సిమెంట్ ఫ్యాక్టరీలు కరీంనగర్ జిల్లాలో పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఉద్యోగులు ఈ పోటీలలో పాల్గొనవచ్చును భోజన, వసతి సదుపాయాలను కంపెనీ ఉచితంగా కల్పిస్తుంది.

అభ్యర్థులు తమ ఎంట్రీలను జనవరి 15 తేదీలోగా ఫ్యాక్టరీ మేనేజరు, కేసోరాం సిమెంట్, బసంత్‌నగర్, కరీంనగర్ జిల్లా అన్నట్రరువామాకు వంపాలి వాలీబాల్‌కు 15 రూపాయలు, షటిల్ బ్యాడ్మింటన్‌కు అయిదు రూపాయల ప్రవేశ రుసుమును కూడా అభ్యర్థులు చెల్లించాలి.

ఉన్నతాధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పరిశ్రమలకు సహాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 28- ఇటీవల తుపానుకు కృష్ణాజిల్లాలో దెబ్బతిన్న పరిశ్రమలకు సహాయం చేసే కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు పరిశ్రమలశాఖ అదనపు డైరెక్టరు శ్రీ కె సి. రావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇక్కడకు ప్రత్యేకంగా పంపించింది.

దెబ్బతిన్న పరిశ్రమలకు వివిధ ఆర్థిక సంస్థల నుంచి సహాయం అందేట్టు సిమెంటు రేకులవంటి నిర్మాణ సామగ్రిని అందజేసేట్టు పరిశ్రమల శాఖ చూస్తుంది

ఇప్పటివరకు 101 యూనిట్‌లకు 15 లక్షలకు పైగా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంకు, సిండికేట్ బ్యాంకు, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, ఆంధ్రబ్యాంకు తదితర సంస్థలు ఈ సహాయాన్ని సమకూర్చాయి. మరి పెక్కు సంస్థలకు సహాయం ఇచ్చే విషయం పరిశీలనలో వుంది.

ఇప్పటివరకు 374 యూనిట్‌లకు 18246 బస్తాల సిమెంట్, 57 యూనిట్‌లకు 37-8 ఎ సి రేకులు, 146 యూనిట్‌లకు 10362 జి సి రేకులు ఇవ్వడం జరిగింది ఇంకా కొన్ని దరఖాస్తులు పరిశ్రమల శాఖ పరిశీలనలో వున్నాయి. దరఖాస్తుదారు అందరికీ సామగ్రి అందించడానికి ఏర్పాటు చేస్తున్నట్టు ప్రాంతీయ పరిశ్రమల అభివృద్ధి అధికారి శ్రీ బి కిష్కిండయ్య ఒక ప్రకటనలో తెలిపారు

వివరాలకు కాని, సహాయం కాని కావలసిన వారు పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టరును ఇక్కడి కాంగ్రెసు ఆఫీసు రోడులో వున్న పరిశ్రమల శాఖ డివ్యూటి డైరెక్టరు కార్యాలయములో సంప్రతించవచ్చు

ఆకాశవాణి

శుక్రవారం డిసెంబర్ – 30

విజయవాడ

ఉ॥ 8-30 గీతం శ్రీలత : వీణ. మ॥ 11-50 మదురై మణి అయ్యర్ : గానం. 12-40 చిత్రతరంగిణి 1-10 శ్రోతల కోరిన శాస్త్రీయ సంగీతం, 2-10 గజానన్ రావు తోపి : మౌత్ ఆర్గన్. సా॥ 7-15వరకులో ముఖ్యమైన రికార్డులు-వాటి అనుకూలత- ఇ. జగన్నాథరావు

హైదరాబాద్ — ఎ

ఉ॥ 8-50 మదుర మీనాక్షి చంద్రన్ : గానం మ॥ 11-45 చిత్రసీమ 2-10 అర్. ఎచ్చమణి : వీణ సా॥ 5-30 భారత ఎలక్ట్రానిక్ కార్పొరేషన్: డాక్యుమెంటరీ రూపకం సమర్పణ : ఉపద్రష్ట కృష్ణమూర్తి. 8-05 మీరు కోరిన పాటలు, 8-45 లలిత సంగీతం: వి. నళం, 9-10 మీరా శేషాద్రి: గానం.

హైదరాబాద్ — బి

ఉ॥ 9-15 రోహవతి మూర్తి : గానం. మ॥ 2-30 గజేంద్ర: ఎట్వీన్ సుల్తానా, తలత్ మహమూద్, కమలీ విస్తా, మహమ్మద్ రఫి, సా॥ 8-15 సుగమ్ సంగీత్. కల్యాణి మంజూదార్, తలత్ మహమూద్, స్వప్నా సేన్ గుప్తా బృందం.

ఉ॥ 7-10 సుగమ్ సంగీత్ : బయ్యాలాయి, సా॥ 6-15 ఐ శివరాం : వీణ

విశాఖపట్టణం

సా॥ 8-00 వీర్రాజు కథ, గేయ కథా నిక – రచన : ఒడ్డి వాగేశ్వరరావు 8-15 చిత్రగుంజన్, 8-30 స్వరమాలిక. 9-30 సంగీత్ తత్వం.

కడప

ఉ॥ 8-30 ఎం. వి. వరాహస్వామి - గోటువాద్యం. మ॥ 12-40 చిత్రలహరి

మద్రాసు — ఎ

మ॥ 12-02 ఆర్. త్యాగరాజన్ : వేణువు, 1-30 ఎం. రాధాకృష్ణ: వయొలిన్, 2-10 కల్పకం సుబ్రహ్మణ్యం: గానం.

మద్రాసు—బి

ఉ॥ 6-25, 9-10 & 11-30 క్రికెట్ ప్రత్యక్ష వ్యాఖ్యానం, సా॥ 5-55 పాశ్చాత్య సంగీతం.

సంపూర్ణంగా సక్రమంగా
వాడండి రోగోర్
కళకళలాడే ప్రత్తి దిగుబడుల
చూడండి కళ్ళారా.

మీ ప్రత్తి పంటకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. మీ ప్రత్తి పంటకు ఒకసారి క్రిమిజాడ్యం తగిలితే మీరు పడిన శ్రమ అంతా వ్యర్థమై ఆనందం అంతరిస్తుంది. కాని నిరాశపడకండి.

రోగోర్ మీకు తోడ్పడగలదు. కళకళలాడే పంట పొలాలను రసం పీల్చే క్రిమి కీటకజాడ్యం పట్టకముందే పురుగులను పూర్తిగా నాశనం చేయండి. అత్యంత ఫలవంతమైన రోగోర్‌తో. రాల్లిస్ ప్రభావశాలి కీటకనాశని రోగోర్ మీ ప్రత్తి పంటను రక్షించగలదు. క్రిములను తుదముట్టించగలదు. రోగోర్‌ను సక్రమ ప్రమాణంలో వాడండి. మీ ప్రత్తి దిగుబడులను పెంచండి. మొలకెత్తిన 15 నుంచి 20 రోజుల తదుపరి, ఎకరాకు 250, మి.లీ.

చొప్పున రోగోర్ స్ప్రే చేయండి. 15 రోజుల వ్యవధిలో మరి 2 లేక 3 సార్లు అలాగే స్ప్రే చేయండి. మొక్క పెరుగుదలను బట్టి రోగోర్ వాడుక ప్రమాణాన్ని క్రమంగా ఎకరాకు 300 నుంచి 400 మి.లీ. వరకు పెంచండి.

వాడండి సక్రమంగా రోగోర్
ప్రత్తి పైరు పెరుగుదల
ఎంతో జోరు

RALLIS
TATA FISON
PESTICIDES

ఇతర వివరములకు వీటిని సంప్రతించండి :
రాల్లిస్ ఇండియా లిమిటెడ్
వర్టికల్స్ & పెస్టిసైడ్స్ డివిజన్,
1-7-241/11B, సరోజిని దేవి రోడ్,
సికింద్రాబాద్ 500 003
పోస్ట్ బాక్స్ 713,
ప్రకాశం నగర్,
మొగల్ రాజపురం,
విజయవాడ 520 010.

OBM-8425-TEL

Printed and Publishd by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010.
Editor : Nanduri Ramamohana Rao.

యమగోల 1977 సూపర్‌హిట్





విచిత్రంకాదు
జరుగుతున్న నిజం
యక్షప్రశ్నలలో సమతమతం
కావద్దు. మా విజయా
గ్రూపులో నెంబరుగా
చేరండి.

మొదటి డ్రా 1-1-78

మీ సొమ్ముపై గరిష్ట బోనస్‌తోనూ పుష్పుల్లోపెట్టి తిరిగి ఇస్తాము. అంతే కాదు విలువైన సబహూమతులుకూడా. వైశ్యాదాయులవారి ఫిక్స్‌డ్ డిపాజిట్లు రశీదు యిచ్చే ఏకైక సంస్థ.

VIJAYAWADA SAVINGS PRIVATE LTD
విజయవాడ సేవింగ్స్ ప్రైవేట్
లిమిటెడ్
ప్రకాశంరోడ్డు, విజయవాడ-520 002
Phone : 76572

సంస్మరణ-ప్రథమవర్ధంతి
సుందర కొండలరావుగారు
మరణము : 29-12-1976
మీరు మమ్మల్ని విడి సంవత్సరము అయినప్పటికీ మీ జ్ఞాపకాలు సదా మాతో నే విలసిస్తూనే వున్నాయి. మీ ఆత్మకు ఎల్లప్పుడూ శాంతి ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.
ఇట్లు
సుందర లక్ష్మీకాంతం (భార్య)
సుందర రామకృష్ణరాజు, మోహనరావు, సుబ్బారావు (కుమారులు)
సుందర అప్పారావు (సోదరుడు), మరియు కుమార్తెలు & కోడళ్ళు

A.P.S.F.
క్వేష్ సర్టిఫికెట్లు
కొనండి!
రు.11లు మాత్రమే!
లక్షల బహుమతులు
గెలుపొందవచ్చు!
వివరములకు:
A.P.S.F
P.B.No.47. RAJAHMUNDRY



జ్యోతి చిత్ర
సినిమా వార పత్రిక
చదవండి



ఊరంతా మొరటోడు...మొరటోడు అంటే నిజంగానే
మొరటోడుగా మారిన మంచివాడి కథ....

నిర్మాత: సురేష్‌బాబు దర్శకత్వం: నాగేష్
ఆంధ్ర-నిడెడ్: నవయుగ నైజాం విజయి సురేష్ పిక్చర్స్
nvkr